# జర్నలిస్ట్ డైరీ

తెలుగు దినపత్రిక

సంపుటి: 11 సంచిక: 355 గురువారం 17-07-2025 పేజీలు: 08 వెల రూ. 3 www.epaperjournalistdiary.com


హోంబలేలో మూడు భారీ చిత్రాలు..

## ప్రభాస్ ఏమన్నారంటే



8లో..

## బీసీ రిజర్వేషన్లు బీజేపీకి ఇష్టం లేదు.. సీతక్క కామెంట్స్

* మహిళలను కోటీశ్వరులను చేస్తాం

2





### ముగిసిన తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ..

# జలవివాదంపై కీలక నిర్ణయాలు..

* తెలుగు రాష్ట్రాల జలవివాదాలపై ముగిసిన సమావేశం..
* జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఉన్నతస్థాయి భేటీ..
* హాజరైన తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి..
* కీలక నిర్ణయాలు తీసుకున్న సమావేశం..

2

## 25 వేల మంది ప్రజాప్రతినిధులు అయ్యే వరకు మా పోరాటం ఆగదు!: కవిత



* బీసీ రిజర్వేషన్లను సబ్ కేటగరైజేషన్ చేయాలని కవిత డిమాండ్
* రాజకీయ అవకాశాలు దక్కని కులాలకు ఫలాలు దక్కాలన్న కవిత
* బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలన్న కవిత

2

## మేడిగడ్డమీద కూర్చుని చర్చిద్దాం..

### రేవంత్ కు కేటీఆర్ సవాల్..

* నాగార్జున సాగర్ మీద చర్చకు రావాలన్నడు
* కానీ మధ్యలోనే మాట తప్పిండు
* కేటీఆర్ సంచలన

2



## గోదావరి జలాలు, పోలవరం-బనకచర్లపై జగన్ కీలక



6

* గోదావరి, పోలవరం - బనకచర్ల ప్రాజెక్టుపై జగన్ కీలక వ్యాఖ్యలు..
* పొరుగు రాష్ట్రాలు చేపట్టిన ప్రాజెక్టులతో మిగులు నీటి లభ్యత ప్రశ్నార్థకం..




### బనకచర్ల ప్రాజెక్టును ఒప్పుకునే ప్రసక్తే లేదు..

## ఇప్పటికే కృష్ణా జలాలను తీసుకెళ్లారు..

* బనకచర్ల ప్రాజెక్టును ఒప్పుకునే ప్రసక్తి లేదు..
* బనకచర్ల ఒకటే ఎజెండా పెడితే చర్చకు రాలేమని చెప్పాం..
* కృష్ణా జలాలను చంద్రబాబు, జగన్

2



## ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ

* ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన
* ఏపీ ఆర్థిక పరిస్థితిపై నిర్మలా సీతారామన్ తో చర్చ
* కేంద్రం నుంచి అదనపు నిధుల కోసం విజ్ఞప్తి
* సానుకూలంగా స్పందించిన నిర్మలా!

2

### కేసీఆర్ తో హరీష్ రావు సమావేశం..

## బనకచర్ల ప్రాజక్టుపై చర్చ!

* మాజీ సీఎం కేసీఆర్ తో హరీష్ రావు కీలక భేటీ..
* బనకచర్ల ప్రాజెక్టుపై ప్రత్యక్ష పోరాటానికి కేసీఆర్ ప్లాన్..
* ఈ నేపథ్యంలో కేసీఆర్,

2



## ముగిసిన తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ..

# జలవివాదంపై కీలక నిర్ణయాలు..

* తెలుగు రాష్ట్రాల జలవివాదాలపై ముగిసిన సమావేశం..
* జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఉన్నతస్థాయి భేటీ..
* హాజరైన తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి..
* కీలక నిర్ణయాలు తీసుకున్న సమావేశం..

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ రంగంలోకి దిగింది..



జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి.. నీటిపారుదల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు.. గోదావరి, కృష్ణా జలాల వినియోగం, ప్రాజెక్టుల నిర్మాణాలపై చర్చ సాగింది.. గంటన్నరపాటు సాగిన ఈ భేటీ ముగిసిన తర్వాత ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ.. సమావేశంలో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు..

ఇచ్చిపుచ్చుకునే వాతావరణంలో చర్చలు జరిగాయని తెలిపారు మంత్రి నిమ్మల.. తెలుగు ప్రజలంతా ఒక్కటే అనే స్ఫూర్తితో ఈ రోజు చర్చలు జరిగాయి. మూడు అంశాలపై నిర్ణయాలు జరిగాయి.. రిజర్వాయర్ల ద్వారా బయటకు వెళ్లే నీటిని లెక్కలు వేసేందుకు టెలిమెట్రీ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు.. శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు ప్రజల ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్.. శ్రీశైలం ప్రాజెక్ట్ కు మరమ్మత్తులు సత్వరమే చేపట్టాలని నిర్ణయించారు.. గోదావరి నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం హైదరాబాద్ లో, కృష్ణా నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం అమరావతిలో పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు నిమ్మల రామానాయుడు.. ఇక, తెలంగాణ ప్రస్తావించిన పలు అంశాల్లో సాంకేతిక అంశాలు ఇమిడి ఉన్నాయి.. కాబట్టి, ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం నేతృత్వంలో ఇరు రాష్ట్రాలకు చెందిన సాంకేతిక నిపుణులు, పాలనాపరమైన అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు ఏపీ మంత్రి రామా నాయుడు.. "బనకచర్ల" ప్రాజెక్ట్ తో పాటు, ఇతర అన్ని అంశాలను కూడా ఈ ప్రత్యేక కమిటీ పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటుంది. జాప్యం లేకుండా, వచ్చే సోమవారం కల్లా ఈ కమిటీ ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు మంత్రి నిమ్మల రామానాయుడు..



## మేడిగడ్డమీద కూర్చుని చర్చిద్దాం..

# రేవంత్ కు కేటీఆర్ సవాల్..

* నాగార్జున సాగర్ మీద చర్చకు రావాలన్నడు
* కానీ మధ్యలోనే మాట తప్పిండు
* కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డి పదే పదే మేడిగడ్డ బరాజ్ కూలిందంటున్నారు.. దమ్ముంటే అదే మేడిగడ్డ మీద కూర్చుని చర్చపెడుదాం వస్తావా అంటూ సవాల్ విసిరారు మాజీ మంత్రి కేటీఆర్. తెలంగాణ భవన్ లో బుధవారం జరిగిన దళిత బంధు సాధన సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మధ్య సీఎం రేవంత్ రెడ్డి తన తప్పులను కప్పి పుచ్చుకోవడానికి పదే పదే మేడిగడ్డ కూలిందంటున్నాడు. ఆయన ఆరోపణలకు మేం క్లారిటీ ఇస్తాం. రేవంత్ రెడ్డి కూలిందంటున్న మేడిగడ్డ బరాజ్ మీదకే చర్చకు రావాలి. దమ్మంటే రేవంత్ మేము విసిరిన సవాల్ స్వీకరించాలి. మమ్మల్ని చర్చకు రావాలంటూ పారిపోయిన పిరికి వ్యక్తి రేవంత్ రెడ్డి అన్నారు కేటీఆర్.

నాగార్జునసాగర్ కట్టపైన చర్చకు వస్తావా అని రేవంత్ రెడ్డి సవాల్ విసురుతున్నారు. నాగార్జున సాగర్ మీద కాదు.. ముందు మేడిగడ్డ బ్యారేజ్ మీద చర్చకు రావాలి. ఇప్పటికే మా సీనియర్ నాయకులు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి మేడిగడ్డ బరాజ్ వద్దకు వెళ్లి వచ్చి మరి సవాల్ విసిరిండు. తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గం చివరి మడి వరకు నీరు ఇచ్చిన నాయకుడు కేసీఆర్ అని రేవంత్ కు తెలుసు. అయినా కూడా రేవంత్ రెడ్డి అబద్ధాలు మాట్లాతున్నాడు. ఆయన పదే పదే తన దగ్గర బడ్జెట్ లేదని తప్పించుకుంటున్నాడు. ఏమైనా అంటే నన్ను కోసుకుని తింటారా అంటున్నాడు. రానున్న స్థానిక సంస్థల్లో ప్రజలు సరైన బుద్ధి చెప్తారు అంటూ చెప్పారు కేటీఆర్.



## బీసీ రిజర్వేషన్లు బీజేపీకి ఇష్టం లేదు.. సీతక్క కామెంట్స్

* మహిళలను కోటీశ్వరులను చేస్తాం
* బీసీల రిజర్వేషన్లకు బీజేపీ అడ్డు
* మంత్రి సీతక్క ఫైర్

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

బీజేపీపై మంత్రి సీతక్క హాట్ కామెంట్స్ చేశారు. తాము బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తీసుకొస్తుంటే బీజేపీ జీర్ణించుకోలేకపోతోందన్నారు. బీసీల రిజర్వేషన్లకు బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకమే అని ఫైర్ అయ్యారు. బీసీల సాధికారత కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బీసీలకు రిజర్వేషన్లు రావాలన్నారు మంత్రి సీతక్క. ఈ సందర్భంగా తన శాఖ పరిధిలోని అంశాలపై, ఇతర ప్రభుత్వ పథకాలపై మాట్లాడారు. బడి పిల్లల యూనిఫార్మ్ ల ద్వారా మహిళ సంఘాలకు 30 కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు సీతక్క. తమ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లను కూడా చేస్తోందన్నారు. అంబానీ లాంటి కోటీశ్వర్లు నడిపే సోలార్ ప్లాంట్లు కూడా మహిళ సంఘాలకు ఇస్తున్నామని వివరించారు.

మా పాలనలో 26 వేల కోట్లు రుణాలు ఇచ్చాం. మహిళ సంఘాల నుంచి 98 శాతం లోన్లు రిపేమెంట్ చేసారు. బ్యాంకర్లు లోన్లు ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు. అద్దె బస్సులను ప్రభుత్వం ష్యూరిటీ మీద తెచ్చి మహిళలకు ఇస్తుంది. అనేక కష్టాలు పడ్డ మహిళా సంఘాలు ఈరోజు కోట్లాది రూపాయల సంపాదించె స్థాయికి చేరాయి. ఆడవాళ్లు కలిసి ఉండరు అనే సామెతలు ఉన్న చోట 67 లక్షల మంది సంఘాల్లో ఐక్యంగా ఉంది శక్తిని చాటుతున్నారు. మహిళా సంఘం సభ్యురాలు ప్రమాదవశాత్తు చనిపోతే 10 లక్షలు ఎక్స్ గ్రేషియో ఇస్తున్నాం. మహిళా సంఘాల వాళ్ళకి రెండు చీరలు ఇస్తున్నాం.. నాణ్యమైన చీర ఇస్తాం. బొంబాయి, సూరత్ నుంచి చీరలు తేవడం లేదు. అటవీ ఉత్పత్తులను మహిళా సంఘాల ద్వారా ప్రోత్సహిస్తున్నాం. తెలంగాణ మహిళా సంఘాల కృషిని ప్రధాని మన్ కీ బాత్ లో నాలుగైదు సార్లు పొగిడారు అంటూ మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు.

## ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తో

# ఏపీ సీఎం చంద్రబాబు భేటీ

* ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన
* ఏపీ ఆర్థిక పరిస్థితిపై నిర్మలా సీతారామన్ తో చర్చ
* కేంద్రం నుంచి అదనపు నిధుల కోసం విజ్ఞప్తి
* సానుకూలంగా స్పందించిన నిర్మలా!

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం నాడు ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా జరిగిన ఈ భేటీలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పోలవరం ప్రాజెక్టు, గ్రామీణ ఉపాధి హామీ పథకం వంటి అంశాలతో పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి కేంద్రం నుంచి అదనపు నిధుల కోసం చంద్రబాబు కోరినట్లు తెలుస్తోంది.

ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కూడా పాల్గొన్నారు. రాష్ట్ర విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన ఆర్థిక నష్టాలను 16వ ఆర్థిక సంఘం దృష్టిలో ఉంచుకుని నిధుల కేటాయింపులో పరిగణనలోకి తీసుకోవాలని చంద్రబాబు కోరారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రం మరింత మద్దతు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ భేటీలో రాయలసీమ ప్రాంతాన్ని కరవు నుంచి కాపాడేందుకు కేంద్రం మద్దతు అందించాలని కూడా చంద్రబాబు కోరినట్లు సమాచారం. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అభివృద్ధి ప్రాజెక్టులపై కేంద్రం నుంచి సానుకూల స్పందన లభించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఇతర టీడీపీ ఎంపీలు కూడా పాల్గొన్నారు.

## 25 వేల మంది ప్రజాప్రతినిధులు అయ్యే వరకు మా పోరాటం ఆగదు!: కవిత

* బీసీ రిజర్వేషన్లను సబ్ కేటగరైజేషన్ చేయాలని కవిత డిమాండ్
* రాజకీయ అవకాశాలు దక్కని కులాలకు ఫలాలు దక్కాలన్న కవిత
* బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలన్న కవిత

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**



25 వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అయ్యేంత వరకు తమ పోరాటం ఆగదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఆ 25 వేల పదవుల్లో సగం మహిళలకు కేటాయించే అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. బంజారాహిల్స్‌లోని తన నివాసంలో యూపీఎఫ్ నాయకులు, 72 కులాల ప్రతినిధులతో కవిత సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని కులాల కోసం సబ్ కోటా ఉండాలని ఆమె కొత్త డిమాండ్‌ను తెరపైకి తీసుకువచ్చారు. సర్పంచ్‌లు, ఎంపీపీలుగా ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని ఎన్నో కులాలు బీసీలలో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు.

బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడం ఎంత ముఖ్యమో, అవకాశాలు దక్కని కులాల కోసం సబ్ కోటా ఇవ్వడం కూడా అంతే ముఖ్యమని కవిత స్పష్టం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని, అది కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశమని ఆమె వెల్లడించారు. ఇదివరకే రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లులు కేంద్రం వద్ద పెండింగులో ఉన్నాయని ఆమె తెలిపారు.

స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ కేబినెట్ చేసిన సవరణ తీర్మానం గవర్నర్ వద్ద పెండింగులో ఉందని, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దానికి ఆమోద ముద్ర వేసి బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్‌పై గెజిట్ విడుదల చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసినా, ఎవరైనా కెవియట్ దాఖలు చేయకుంటే, కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లకు అడ్డు తగిలే అవకాశం ఉందని ఆమె హెచ్చరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

రిజర్వేషన్లను పెంచుతూ చట్ట సవరణ చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంటే, సబ్ కేటగరైజేషన్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే అని ఆమె అన్నారు. రాజకీయ అవకాశాలు దక్కని కులాలకు ఫలాలు చేరాలంటే సబ్ కేటగరైజేషన్ ఒక్కటే మార్గమని ఆమె అభిప్రాయపడ్డారు.

## కేసీఆర్ తో హరీష్ రావు సమావేశం.. బనకచర్ల ప్రాజక్టుపై చర్చ!

* బనకచర్ల ప్రాజెక్టుపై ప్రత్యక్ష పోరాటానికి కేసీఆర్ ప్లాన్..
* ఈ నేపథ్యంలో కేసీఆర్, హరీష్ రావు భేటీకి ప్రాధాన్యత..

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

హైదరాబాద్ లోని నందినగర్ నివాసంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుతో మాజీ మంత్రి హరీష్ రావు కీలకంగా సమావేశమయ్యారు. గోదావరిబనకచర్ల ప్రాజెక్టును కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ముఖ్యమంత్రుల సమావేశం ఎజెండాలో చేర్చిన నేపథ్యంలో ఈ భేటీలో చర్చించే అవకాశం ఉంది. అలాగే, తెలంగాణ సర్కార్ ఇప్పటికే బనకచర్ల ప్రాజెక్టును ఎజెండా నుంచి తొలగించాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. బీఆర్ఎస్ పార్టీ అయితే బనకచర్ల ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకిస్తూ, ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు అనుకూలంగా ఉందని విమర్శలు గుప్పించింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశంలో ఏపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ నేతలు ఇప్పటికే పలు మార్లు ఆరోపణలు చేశారు.



ఇక, బనకచర్ల ప్రాజెక్టుపై మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ సిద్ధమవుతోన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కేసీఆర్, హరీష్ రావు సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. ఇందుకు సంబంధించిన వ్యూహాలపై కేసీఆర్, హరీష్ రావు మధ్య చర్చ జరిగే ఛాన్స్ ఉందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

## 48వ ఢిల్లీ పర్యటన గుట్టు రట్టయింది

* ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ
* ముసుగు వీడింది.. నిజం తేటతెల్లమయిందని కేటీఆర్ ట్వీట్
* కోవర్టులు ఎవరో, తెలంగాణ కోసం కొట్లాడిన వారు ఎవరో తేలిపోయిందన్న కేటీఆర్

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. "ముసుగు వీడింది, నిజం తేటతెల్లమయింది.. 48వ ఢిల్లీ పర్యటన గుట్టు రట్టయింది" అంటూ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు.
"తెలంగాణ వ్యతిరేకిని ముఖ్యమంత్రిగా గెలిపించినందుకు నిధులు రాహుల్ గాంధీకి, నీళ్లు చంద్రబాబుకి... బూడిద తెలంగాణ ప్రజలకి!" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.
ఇరు రాష్ట్రాల సమావేశంలో బనకచర్ల గురించి చర్చకు రాలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుకాయించారని ఆరోపించారు. గురుదక్షిణగా గోదావరి జలాలను అప్పజెప్పటం కోసమే రేవంత్ రెడ్డి గద్దెనెక్కారా? అని నిలదీశారు. జై తెలంగాణ అనడానికి ఉన్న సిగ్గు.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల హక్కులను చంద్రబాబుకి ధారపోయడానికి మాత్రం లేదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.
"కోవర్టులు ఎవరో, తెలంగాణ కోసం కొట్లాడిన వారు ఎవరో ఈరోజుతో తేలిపోయింది. నీ గురువుపై విశ్వాసం చూపించడానికి తెలంగాణ విధ్వంసం కావలసిందేనా? ఇంకెందుకు రెండు రాష్ట్రాలు, ఇద్దరు ముఖ్యమంత్రులు? నిన్ను ఎన్నుకున్న పాపానికి సరిహద్దులు చెరిపేయి. అప్పుడు తెలంగాణా మీద నీ అక్కసు చల్లారుతుందేమో! జై తెలంగాణా అనాల్సిన బాధ నీకు తప్పుతుందేమో!" అని రాసుకొచ్చారు. ఒక్క మాట గుర్తు పెట్టుకో... ఒక్క బొట్టు నీరు అక్రమంగా అప్పజెప్పినా, మరో పోరాటం చూస్తావని హెచ్చరించారు. "ప్రాంతేతరుడు మోసం చేస్తే తరిమి, తరిమి కొడతాం! ప్రాంతం వాడు మోసం చేస్తే ఇక్కడే పాతి పెడతాం! తెలంగాణను పీక్కుతింటున్న రాబందుల పని తప్పక పడతాం!" అని హెచ్చరించారు.

## బనకచర్ల ప్రాజెక్టును ఒప్పుకునే ప్రసక్తే లేదు..

# ఇప్పటికే కృష్ణా జలాలను తీసుకెళ్లారు..

* బనకచర్ల ప్రాజెక్టును ఒప్పుకునే ప్రసక్తి లేదు..
* బనకచర్ల ఒకటే ఎజెండా పెడితే చర్చకు రాలేమని చెప్పాం..
* కృష్ణా జలాలను చంద్రబాబు, జగన్ అక్రమంగా తరలించారు: మంత్రి కోమటిరెడ్డి

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**



ఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో కాసేపట్లో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరగబోతుంది. ఈ భేటీపై లంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. బనకచర్ల ప్రాజెక్టును ఒప్పుకునే ప్రసక్తి లేదన్నారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్ట్ ఒకటే ఎజెండాగా పెడితే చర్చలకు రాలేమని కేంద్ర ప్రభుత్వానికి తేల్చి చెప్పామన్నారు. అలాగే, ఇప్పటికే తెలంగాణకు సంబంధించిన కృష్ణా జలాలను చంద్రబాబు, జగన్ అక్రమంగా తరలించుకుపోయారని ఆరోపించారు. ఇక, భవిష్యత్ లో గోదావరి నదిపై నాసిక్ లో ప్రాజెక్టులో కడితే ఎండిపోతుంది.. అప్పుడు తెలంగాణ పరిస్థితి ఏం కావాలన్నారు. కాగా, కాళేశ్వరం ప్రాజెక్టు దేశంలోనే వింత అన్నారు.. కూలిపోతే ప్రపంచంలోనే వింత అవుతుంది.. మేడిగడ్డ మొత్తం కూలిపోతుందని ఎన్డీఎస్ఏ ఇప్పటికే రిపోర్టు కూడా ఇచ్చిందని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు.
మరోవైపు, ఉప్పల్ ఫ్లైఓవర్ పనులను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. యాదగిరిగుట్ట భువనగిరి వరంగల్ హైవేపై దాదాపు 8 ఏళ్ల క్రితం ప్రారంభించిన ఫ్లైఓవర్ పనులు ఆర్థిక వనరులు, ఇతర కారణాల వల్ల తీవ్ర జాప్యం జరిగింది.. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఫ్లైఓవర్ పై ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో సైతం చర్చలు జరిపి పనుల్లో వేగం పెంచామన్నారు. కేంద్రాన్ని ఒప్పించి మొన్నటి వరకు పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ను సైతం మార్చి కొత్తవారికి పనులు అప్పగించాం.. ప్రత్యేక శ్రద్ధతో పనుల్లో వేగాన్ని పెంచి త్వరితగతిన పనులు చేస్తున్నాం.. వచ్చే దసరా నాటికి ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కోమటిరెడ్డి హామీ ఇచ్చారు.

# మీడియాపై అరాచకాలు ఇంకెన్నాళ్లు..?

* రంగారెడ్డి జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు
* జర్నలిస్ట్ ఖాజా పాషాని కలుసుకున్న జిల్లా నాయకులు, స్థానిక జర్నలిస్టులు
* కారు దాడి ఘటనపై తీవ్ర ఆందోళన
* షాద్ నగర్ సిఐతో మాట్లాడిన జిల్లా జర్నలిస్టులు
* అరాచక శక్తులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 16 (జర్నలిస్ట్ డైరీ) :**

షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు ఎండి ఖాజాపాషా కేపీ వాహనాన్ని ధ్వంసం చేసిన ఘటనలో రంగారెడ్డి జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం షాద్ నగర్ పట్టణంలోని రైతు కాలనీలో జర్నలిస్ట్ కేపీ స్వగృహానికి రంగారెడ్డి జిల్లా పిడబ్ల్యూజేఫ్ నాయకులు వార్త జిల్లా బ్యూరో రఘుపతి, సూర్య జిల్లా బ్యూరో గణేష్, నవతెలంగాణ బ్యూరో సైదులు హైదరాబాద్ స్థానిక జర్నలిస్టులతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులపై రోజురోజుకు అధికమవుతున్న దాడులు దౌర్జన్యాలు నశించాలని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ విజయ్ కుమార్ తో ఫోన్లో మాట్లాడారు. ఇలాంటి ఆకృత్యాలకు చెక్ పెట్టాలని, ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఫోనులో కోరారు. సీఐ త్వరలోనే నిందితులను పట్టుకుంటామని చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మీడియాతో టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా నాయకులు రఘుపతి, గణేష్, సైదులు మాట్లాడుతూ.. సీనియర్ జర్నలిస్ట్ కేపి వాహనాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమాజంలో కలం ద్వారా తన గళాన్ని వినిపిస్తూ సమాచార రంగంలో నాణ్యమైన ఎన్నో సేవలు అందిస్తున్న కేపీ పట్ల దుండగులు ఇలాంటి చర్యలకు పాల్పడడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఈ సంఘటనను జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టు సంఘాలతో చర్చించి యూనియన్ పరంగా కూడా బాధిత జర్నలిస్టు కేపీకి మద్దతు తెలియజేస్తామని తెలిపారు. జర్నలిస్టులపై ఇలాంటి అర్చకాలు ఇంకెన్నాళ్లని దోషులైన వారు ఎంత పెద్ద స్థాయిలో ఉన్న వెంటనే శిక్షించాలని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఫెడరేషన్ జిల్లా నాయకుల రాకతో స్థానిక జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఫెడరేషన్ నాయకులు లక్కాకుల రమేష్ కుమార్, నరసింహారెడ్డి, నరేష్, రాకేష్ సాయినాథ్ రెడ్డి, బైరమోని మహేష్, బూర్గుల రమేష్, కృష్ణ, జగన్, భాస్కర్, రవి తేజ, నరేందర్ తదితరులు ఉన్నారు.

**నిధితులపై చర్యలు తీసుకోవాలి - సీనియర్ నేతలు నాగిళ్ళ గోపాల్ గుప్తా, పటోళ్ల వెంకటేశ్వర రెడ్డి**

జర్నలిస్ట్ కేపీ వాహనంపై దాడి చేసిన నిందితులను పోలీసులు వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని పట్టణ సీనియర్ నాయకులు నాగిళ్ళ గోపాల్ గుప్తా, పటోళ్ల వెంకటేశ్వర రెడ్డిలు డిమాండ్ చేశారు. బుధవారం జర్నలిస్ట్ కేపీని వారు కలుసుకొని మద్దతు తెలియజేశారు. సభ్య సమాజంలో తలదించుకునే లాంటి సంఘటనలు సరికావనీ ఇలాంటి ఘటనలపై పోలీసులు వెంటనే విచారణ జరిపి చటారీత్యా చర్య తీసుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.



## సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలి: మాజీ మంత్రి హరీశ్‌రావు

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీలో మొదటి అంశమే బనకచర్ల అని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు (Harishrao) అన్నారు. కానీ.. బనకచర్ల ప్రస్తావనే రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి (Revanth Reddy) చెప్పారని.. ఆయన మాటలు, చేతలకు పొంతన ఉండదని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్టు, ఇతర అంశాల పరిష్కారానికే కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారని ఆయన చెప్పారు. “రాష్ట్రంలో భాజపా, తెదేపా రిమోట్ పాలన కొనసాగుతోంది. కమిటీ నిర్ణయాన్ని అంగీకరిస్తామని సీఎం రేవంత్ చెప్పడం సబబు కాదు. బనకచర్లపై కేంద్రం భేటీయే తప్పు.. సీఎం పాల్గొనడం మరో తప్పు. 4 కేంద్ర సంస్థలు తిరస్కరించిన ప్రతిపాదనపై సమావేశం ఎలా నిర్వహిస్తారు? రాష్ట్రానికి ద్రోహం చేస్తూ సీఎం మరణశాసనం రాశారు. బేషరతుగా ఆయన క్షమాపణ చెప్పాలి” అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.



## 34 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

* పాల్గొన్న ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 16 (జర్నలిస్ట్ డైరీ) :**

సీఎంఆర్ఎఫ్ కార్యక్రమాన్ని పేద ప్రజలు సద్వినియోగించుకోవాలని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు. బుధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను షాద్ నగర్ లోని ఎమ్మెల్సీ కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అందజేశారు. ఫరూక్ నగర్ మండలానికి చెందిన చిత్తాపూర్ సుగుణ, చెన్నయ్య, ఉమంత్యాల సునీత,గడ్డం హరీష్, అలవాల పవన్ కుమార్,వన్నాడ నవ్య రాణి,తీగలపల్లి పవన్ కుమార్, గుడవారతి శ్యాంసుందర్,అనిమి పద్మమ్మ,కేశంపేట మండలానికి చెందిన కాసారపు రంగయ్య, శ్రీనయ్య,భూపాల్ రెడ్డి ,అంజమ్మ, చాపల జంగయ్య,రేణుక,కొత్తూరు మండలానికి చెందిన సభావాత్ కిషన్,ప్రవీణ్ కుమార్,రజిత తల్లోజు,నరసింహారెడ్డి,సురేందర్ రెడ్డి,మైలారం సింధు,నందిగామ మండలానికి చెందిన కట్న జ్ఞానేశ్వర్,మామిలపల్లి పెంటయ్య, చౌదర్ గూడ మండలానికి చెందిన పిట్ట అనిత,లింగమ్మ,జనార్దన్ రెడ్డి, కడ్తాల మండలానికి చెందిన బట్టు యశోద,కుల్కచర్ల మండలానికి చెందిన మల్లమ్మ, చిన్న చింతకుంట మండల్ చెందిన పుష్పలత,దామరగిద్ద మండలానికి చెందిన బోయిని రాములు, మరికల్ మండలానికి చెందిన రామచంద్రయ్య లకు సీఎంఆర్ఎప్ చెక్కులు మరియు పెంట్లవెల్లి మండలానికి చెందిన కర్ణకోట శ్రీనివాసులు,చిన్నంబావి గ్రామానికి చెందిన కుంభకారి నరేష్ లకు ఎల్ఓసీలను మొత్తం 34 మంది లబ్ది దారులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు జడ్పిటిసి రామకృష్ణ, బాబురావు,శేఖర్ పంతులు,కాట్న రవీందర్,ప్రమోద్ పంతులు,యారం శేఖర్ రెడ్డి,నాగిళ్ళ వెంకటేష్,యాదగిరి రావు, బాలరాజు గౌడ్, శ్రీశైలం యాదవ్,గోపాల్ గౌడ్,పిట్టా ప్రేమ్ కుమార్,అశోక్ రెడ్డి,శివరాజ్ గౌడ్, మధుసూదన్ రావు,అజయ్ నాయక్,సోలిపూర్ ఆంజనేయులు, రమేష్ యాదవ్,మున్నూరు నరేందర్,అనమోని నరసింహులు,ఆనంద్ యాదవ్, రెడ్యా నాయక్, నరేందర్ రెడ్డి,మహేష్,రాజు ,నర్సింలు, ధర్మ, జంగిలి కుమార్,ఘనపూర్ నర్సింలు,జంగయ్య,దినేష్ సాగర్,గుట్ట రాజు, అన్మరి రాజు,సుధీర్,మధు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుకు సన్మానం



* పాల్గొన్న రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్

**ఎల్బీనగర్, జూలై 16 (జర్నలిస్ట్ డైరీ) :**

రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది ఎన్ రామచందర్ రావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. న్యాయ వ్యవస్థపై గౌరవం కలిగిన నాయకున్ని సన్మానించడం గర్వంగా ఉందని, ఆయన రాష్ట్ర అధ్యక్షుడు కావడం సంతోషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్ కుమార్, జర్పుల విజయ నాయక్, పగడాల శ్రీశైలం, రవీందర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఐటీ ర్యాంకర్ కు సన్మానం

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 16 (జర్నలిస్ట్ డైరీ) :**

ఫరూఖ్ నగర్ మండలం కిషన్ నగర్ గ్రామంలో మొగిలిగిద్ద పాండు, శివలీల దంపతుల కుమార్తె వైష్ణవి త్రిబుల్ ఐటిలో మంచి ర్యాంక్ సాధించిన సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కిషన్ నగర్ లోని వారి స్వగృహంలో వైష్ణవిని సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఆడపిల్ల చదువు అవనికి వెలుగు అని, ఆడపిల్లలు పట్టుదలతో, ఓపికతో చదివితే విజయం మీ బానిస అవుతుందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కలలుగన్న భేటీ బచావో బేటి పడావో నినాదం వైష్ణవి లాంటి బాలికల్లో స్ఫూర్తిని నింపిందని అన్నారు. భవిష్యత్తులో వైష్ణవి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో



బిజెపి నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మోహన్ సింగ్, చేగు సుధాకర్ అప్ప, చిట్టెం లక్ష్మికాంత్ రెడ్డి, అత్తాపూర్ మహేందర్ రెడ్డి, విట్యాల నర్సింలు, కావలి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణకు అలర్ట్.. రెండురోజుల పాటు భారీ వర్షాలు

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

తెలంగాణకు వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. రెండు రోజులపాటు భారీ వర్షాలు ఉంటాయని తెలిపింది. వర్షాలు లేక రైతాంగం ఇప్పటికే తీవ్ర అవస్థలు పడుతున్న సంగతి తెలిసిందే. మరోవైపు ఎండలు, ఉక్కపోతతో సామాన్య ప్రజానీకం సైతం ఇబ్బందులు పడుతున్నారు. ఈ తరుణంలో..

రేపు (గురువారం) నల్గొండ, సూర్యాపేట, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో భారీ వర్షాలు ఉంటాయని తెలిపింది. అలాగే.. ఎల్లుండి మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట జిల్లాల్లో భారీ వర్ష పడే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. మిగతా జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు ఉండే అవకాశం ఉంటుందని అంచనా వేస్తోంది. ఈ క్రమంలో ఆ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పలు జిల్లాల్లో పడొచ్చని హెచ్చరించింది.

రాజధాని హైదరాబాద్ నగరంలో ఈరోజు సాయంత్రం లేదంటే రాత్రి తేలికపాటి వర్షం పడొచ్చని అంచనా వేస్తోంది. ఇదిలా ఉంటే.. రాష్ట్రంలోని 340 మండలాల్లో ఇప్పటికే లోటు వర్షపాతం నమోదైంది.

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం రెయిన్ అలర్ట్ జిల్లాలు**

ఆదిలాబాద్, ఆసిఫాబాద్, కరీంనగర్, పెద్దపల్లి
భూపాలపల్లి, ములుగు, మంచిర్యాల, నిర్మల్
నిజామాబాద్, జగిత్యాల, కొత్తగూడెం
నల్గొండ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ
రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్
మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్





# మీడియాపై దాడులు సమచితం కాదు

* ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి
* షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఖాజా పాషాను కలిసిన ఎమ్మెల్సీ

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 16 (జర్నలిస్ట్ డైరీ) :**

మీడియాపై దాడులు బెదిరింపులు వ్యక్తిగత కక్షలు రాజకీయాలలో శోభాయమానం చేకూర్చవనీ, మీడియా లేకపోతే సమాజంలో వాస్తవ పరిస్థితి తెలిసే అవకాశం నీతో మాత్రం లేదని అలాంటి మీడియాపై దాడులను తాను ఎట్టి పరిస్థితులలో క్షమించనని పాలమూరు ఎమ్మెల్సీ, షాద్ నగర్ బిఆర్ఎస్ నేత నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం షాద్ నగర్ పట్టణంలోని రైతు కాలనీలో సీనియర్ జర్నలిస్టు ఖాజాపాషా కేపీ స్వగృహంలో ఆయన ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఇటీవల కెపి వాహనాన్ని కృత తెలియని వ్యక్తులు దోషం చేసిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. సమాజంలో ఇలాంటివి మంచి సంస్కృతి కాదని అన్నారు. సమాజంలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియా ప్రతినిధుల పట్ల ఇలాంటి భయానక వాతావరణ సృష్టించడం, అంతర్గతంగా బెదిరింపులకు దిగడం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. పోలీసులు ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మీడియా జోలికి వస్తే భవిష్యత్తులో ఎలా ఉంటుందో పోలీసులు కఠిన చట్టాల ద్వారా నిరూపించాల్సిన అవసరం ఉందన్నారు. సభలు సమావేశాలు పెట్టి నాయకులు మీడియా గురించి గొప్ప విషయాలు చెప్పే బదులు ఇలాంటి ఆపత్కాల పరిస్థితుల్లో జర్నలిస్టులకు స్వయంగా ప్రత్యక్షంగా అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులకు రాజకీయ నాయకులు అండగా నిలబడే సమయం ఆసన్నమైందని ఇలాంటి భౌతిక దాడులు ఎవరు హర్షించరని నవీన్ రెడ్డి స్పష్టం చేశారు. సందర్భంగా నవీన్ రెడ్డి వెంట మాజీ ఎంపిటిసి మాధవి రవీందర్, గణేష్ రెడ్డి, అదేవిధంగా నందిగామ జర్నలిస్టులు యాదయ్య, సందీప్, తదితరులు ఉన్నారు. మీడియాకు అండగా నిలబడని నాయకులు, మేధావులు, తదితర వర్గాల గురించి సమాజంలో ప్రజలు అనుమానిస్తారని పేర్కొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసీల పంపిణి

* 34 మంది లబ్ది దారులకు అందచేసిన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 16 (జర్నలిస్ట్ డైరీ) :**

సీఎంఆర్ఎఫ్ చెక్కులను షాద్ నగర్ లోని ఎమ్మెల్సీ కార్యాలయం లో లబ్దిదారులకు అందచేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.. ఫరూక్ నగర్ మండలానికి చెందిన చిత్తాపూర్ సుగుణ, చెన్నయ్య, ఉమంత్యాల సునీత,గడ్డం హరీష్, అలవాల పవన్ కుమార్,వన్నాడ నవ్య రాణి,తీగలపల్లి పవన్ కుమార్, గుడవారతి శ్యాంసుందర్,అనిమి పద్మమ్మ,కేశంపేట మండలానికి చెందిన కాసారపు రంగయ్య, శ్రీనయ్య ,భూపాల్ రెడ్డి ,అంజమ్మ, చాపల జంగయ్య,రేణుక,కొత్తూరు మండలానికి చెందిన సభావాత్ కిషన్,ప్రవీణ్ కుమార్,రజిత తల్లోజు,నరసింహారెడ్డి,సురేందర్ రెడ్డి,మైలారం సింధు,నందిగామ మండలానికి చెందిన కట్న జ్ఞానేశ్వర్,మామిలపల్లి పెంటయ్య, చౌదర్ గూడ మండలానికి చెందిన పిట్ట అనిత,లింగమ్మ,జనార్దన్ రెడ్డి, కడ్తాల మండలానికి చెందిన బట్టు యశోద,కుల్కచర్ల మండలానికి చెందిన మల్లమ్మ, చిన్న చింతకుంట మండల్ చెందిన పుష్పలత,దామరగిద్ద మండలానికి చెందిన బోయిని రాములు, మరికల్ మండలానికి చెందిన రామచంద్రయ్య లకు సీఎంఆర్ఎప్ చెక్కులు మరియు పెంట్లవెల్లి మండలానికి చెందిన కర్ణకోట శ్రీనివాసులు ,చిన్నంబావి గ్రామానికి చెందిన కుంభకారి నరేష్ లకు LOC లను మొత్తం 34 మంది లబ్ది దారులకు అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు జడ్పిటిసి రామకృష్ణ, బాబురావు,శేఖర్ పంతులు,కాట్న రవీందర్,ప్రమోద్ పంతులు,యారం శేఖర్ రెడ్డి ,నాగిళ్ళ వెంకటేష్,యాదగిరి రావు, బాలరాజు గౌడ్, శ్రీశైలం యాదవ్,గోపాల్ గౌడ్,పిట్టా ప్రేమ్ కుమార్,అశోక్ రెడ్డి,శివరాజ్ గౌడ్, మధుసూదన్ రావు,అజయ్ నాయక్,సోలిపూర్ ఆంజనేయులు, రమేష్ యాదవ్,మున్నూరు నరేందర్,అనమోని నరసింహులు,ఆనంద్ యాదవ్, రెడ్యా నాయక్, నరేందర్ రెడ్డి,మహేష్,రాజు ,నర్సింలు, ధర్మ, జంగిలి కుమార్,ఘ

## ఇది పీకమీద కత్తికాదు...
# నో అనలేని లాబీయింగ్

* **ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**



రాష్ట్రాన్ని పీడిస్తున్న ఆర్థిక బల హీనతను జయించడానికి, రాజకీయంగా సంక్రమించిన బలాన్ని వాడుకుంటున్నారు. ఏ పార్టీకీ స్పష్టమైన సొంత మెజారిటీ సీట్లు లేనప్పుడు కనీస ఉమ్మడి కార్యక్రమాన్ని రూపొందించుకుని ప్రభుత్వాన్ని నడిపే సంకీర్ణ రాజకీయాలను నడిపించడంలో బాబుకంటే అనుభవజ్ఞుడు దేశంలో లేరంటే అతిశయోక్తి కాదు.

కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వ ఏర్పాటులో తెలుగు దేశం పార్టీ 16 ఎంపీలతో కీలక భాగస్వామిగా మారిన నేపథ్యంలో, ఈ రాజకీయ పలుకుబడిని రాష్ట్ర ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడమే లక్ష్యంగా ఆయన అడుగులు వేస్తున్నారు. ఎక్కడ తగ్గాలో ఖచ్చితంగా తెలిసిన ఈ సామర్థ్యంతో ఆయన కేంద్రప్రభుత్వానికి మద్దతు ఇవ్వడంతో సరిపెట్టుకోకుండా ఆంధ్ర ప్రదేశ్ ప్రయోజనాలకు అనుగుణంగా చక్రం తిప్పుతున్నారు.

సంకీర్ణంలో పెద్దపార్టీపై వత్తిళ్ళు, బ్లాక్ మెయిళ్ళు, ప్రభుత్వాన్ని కూల్చెయ్యడాలు గత చరిత్ర.. ఒప్పించడం లేదంటే ఒప్పుకోవడం తప్ప సంకీర్ణంలో మూడో మాటలేదు. ఓర్పు సహనాలతో, తనకున్న నాలెడ్జ్ తో ఒప్పించే "లాబీయింగ్" నైపుణ్యంకూడా చంద్రబాబుకి చాతనైనంతగా భారత రాజకీయాల్లో మరెవరికీ లేదు.

సెక్యులర్ అంశం, ప్రత్యేక హోదా విషయాల్లో తప్ప ఆర్థికవిధానాల్లో ప్రధాని నరేంద్రమోదీకి చంద్రబాబుకి ఎలాంటి తేడాలూ లేవు. ఒకరు వికాస్ నినాదంతో మరొకరు 2047 విజన్ డాక్యుమెంటుతో స్వేచ్ఛా వాణిజ్యానికి , పెట్టుబడుల విధానానికి బ్రాండ్ అంబాసిడర్లే. అన్నీ కుదిరాయి. చంద్రబాబు విజన్ డాక్యుమెంటులో మౌలిక ఆలోచనలను కేంద్రం స్వీకరించింది. మోదీ కోరికపై ఆర్థిక వనరులను క్రోడీకరించి రాష్ట్రాలకు కేటాయించే శక్తి వంతమైన సంస్థ "నీతిఅయోగ్" బృందంతో చంద్రబాబు 5 సార్లు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆ బృందం స్వయంగా ఆంధ్రప్రదేశ్ ను సందర్శించింది కూడా.

అమరావతి నిర్మాణానికి కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన "బహుళపాక్షిక మద్దతు" (multilateral support)ను త్వరగా విడుదల చేయాలని ప్రధానిని కోరారు. ఇది కేవలం కేంద్ర నిధులపైనే కాకుండా, ప్రపంచ బ్యాంకు వంటి అంతర్జాతీయ సంస్థల నుంచి రుణాలు పొందేందుకు కేంద్ర ప్రభుత్వ హామీని కోరే వ్యూహంలో భాగమని అర్థమౌతోంది.

ఇదంతా గమనించినపుడు ముఖ్యమంత్రి తరచుగా ఢిల్లీ వెళ్లడం బలమా? బలహీనతా? అనే ప్రశ్నకు ఆస్కారమే లేదు. ఇది ఒక వ్యూహాత్మక అవసరమని ఆంధ్రప్రదేశ్ స్థితిగతులు అర్థం చేసుకున్న ఎవరికైనా అర్థమైపోతుంది

**నవీన్**
**సీనియర్ జర్నలిస్ట్**

---

## వైమానిక రక్షణలో మరో అస్త్రం.. 15,000 అడుగుల ఎత్తులో 'ఆకాశ్ ప్రైమ్' విజయవంతం..!

భారత సైనిక దళాల వైమానిక రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా మరో కీలక విజయాన్ని దేశం సాధించింది. దేశీయంగా అభివృద్ధి చేసిన 'ఆకాశ్ ప్రైమ్' సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్ వ్యవస్థను భారత ఆర్మీ లడఖ్‌లో 15,000 అడుగుల ఎత్తులో విజయవంతంగా పరీక్షించింది. ఈ పరీక్షలు బుధవారం భారత ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ విభాగం ఆధ్వర్యంలో రక్షణ పరిశోధనా అభివృద్ధి సంస్థ (DRDO) సీనియర్ అధికారుల సమక్షంలో నిర్వహించబడ్డాయి.

ఈ ప్రయోగాల్లో ఆకాశ్ ప్రైమ్ రెండు వేగంగా కదిలే గగన లక్ష్యాలను నేరుగా తాకి ధ్వంసం చేసింది. అధిక ఎత్తులోని తక్కువ ఆక్సిజన్ ఉన్న వాతావరణంలోనూ ఈ మిసైల్ వ్యవస్థ సమర్థంగా పనిచేయగలదని ఈ విజయంతో నిరూపితమైంది. రక్షణ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆకాశ్ ప్రైమ్ యుద్ధ పరిస్థితుల్లోనూ కచ్చితమైన పనితీరు చూపగలదు. ముఖ్యంగా శత్రుదేశాల నుంచి వచ్చే డ్రోన్లు, యుద్ధ విమానాలను ఎదుర్కొనడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది.

Read Also: YS Jagan: హిందీపై తేల్చేసిన జగన్.. భాష నేర్చుకోవడంలో తప్పు లేదు.. కానీ..

ఈ విజయవంతమైన పరీక్షల అనంతరం.. ఆకాశ్ ప్రైమ్ మిసైల్ సిస్టమ్‌ను భారత ఆర్మీ మూడో, నాల్గవ 'ఆకాశ్' రెజిమెంట్లలో భాగంగా తీసుకునే అవకాశం ఉంది. ఇది కొత్తగా పరీక్షించబడిన వ్యవస్థ కాదు. గతంలో "ఆపరేషన్ సిందూర్" సమయంలో ఈ మిసైల్ వ్యవస్థ తన సామర్థ్యాన్ని ఇప్పటికే చాటింది. అప్పట్లో పాకిస్తాన్ సైన్యం ఉపయోగించిన చైనీస్ యుద్ధ విమానాలు, టర్కిష్ డ్రోన్లను అడ్డుకోవడంలో ఆకాశ్ ప్రైమ్ కీలకంగా పనిచేసింది. DRDO అభివృద్ధి చేసిన ఈ సిస్టమ్ పూర్తిగా స్వదేశీ టెక్నాలజీ ఆధారంగా రూపొందించబడింది. అధిక ఎత్తు, తక్కువ ఉష్ణోగ్రతలు, తక్కువ వాయు పీడన లాంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ శత్రు విమానాలను తాకడానికి ఇది అనువుగా ఉంటుంది.

---

## ఈ నెల 21 నుంచి పార్లమెంట్ సెషన్స్.. 8 బిల్లులను ప్రవేశ పెట్టనున్న మోడీ సర్కార్!

* **ఈ నెల 21వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాలు..**
* **ఈ సమావేశాల్లో కొత్తగా ఎనిమిది బిల్లులను ప్రవేశ పెట్టనున్న కేంద్రం..**
* **మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించాలనే ఆలోచనలో కేంద్రం ప్రభుత్వం..**

**జర్నలిస్ట్ డైరీ, జాతీయం:**

వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ఈ నెల 21వ తేదీ నుంచి ప్రారంభం కాబోతున్నాయి. ఈ సెషన్స్ లో కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఎనిమిది బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టనుంది. ఇందులో మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనకు సంబంధించిన బిల్లు కూడా ఉండే అవకాశం ఉంది. అలాగే, మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించాలని కేంద్రం యోచిస్తుంది. ప్రస్తుతం మణిపూర్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను తొలగించే ఆలోచన మోడీ సర్కార్ కి లేదని సమాచారం. ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించారు. రాష్ట్రపతి పాలన కోసం ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి పార్లమెంట్ ఆమోదం తీసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం రాష్ట్రపతి పాలన గడువు ఆగస్టు 13వ తేదీతో ముగిస్తుంది.

**పార్లమెంట్ ముందుకు వెళ్లే 8 బిల్లులు ఇవే..**

* వస్తువులు, సేవల పన్ను (సవరణ) బిల్లు 2025
* పబ్లిక్ ట్రస్ట్ (నిబంధనల సవరణ) బిల్లు 2025
* ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (సవరణ) బిల్లు 2025
* పన్ను చట్టాలు (సవరణ) బిల్లు 2025
* జియోహెరిటేజ్ సైట్స్ & జియోరిమైన్లు (సంరక్షణనిర్వహణ) బిల్లు 2025
* గనులుక్వారీలు (అభివృద్ధినియంత్రణ) సవరణ బిల్లు 2025
* జాతీయ క్రీడా పరిపాలన బిల్లు 2025
* జాతీయ డోపింగ్ నిరోధక (సవరణ) బిల్లు

---

# ట్రంప్ ను దిక్కరించి-ఎలాన్ మస్క్ "అమెరికా పార్టీ" విజయం సాధించేనా?

అమెరికా రాజకీయాల్లో రెండు ప్రధాన పార్టీల ఆధిపత్యాన్ని సవాలు చేసేందుకు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ స్థాపించిన "అమెరికా పార్టీ" కొత్త ఆశలను రేకెత్తిస్తోంది. 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' (మాగా) నినాదంతో డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటికీ...ఆయన పాలన సజావుగా సాగటం లేదు. ఏ నిర్ణయం నిర్దిష్టంగా లేదు.ఆయన నిలకడ లేని పాలన అమెరికా వర్తక, వాణిజ్య వర్గాలను, ఉద్యోగులను, నిరుద్యోగ యువతను, యూనివర్సిటీ ప్రొఫెసర్లను, విద్యార్థులను, దౌత్య వేత్తలను తీవ్రంగా నిరాశ పరిచింది. ట్రంప్ జగమొండిగా అనుసరిస్తున్న "టారిఫ్"విధానం "పిచ్చోడి చేతిలో రాయిలా" మారింది.

అమెరికా లో డెమోక్రటిక్, రిపబ్లిక్ పార్టీల , ఈ రెండు పార్టీల భావజాలాల మధ్య సమతౌల్యాన్ని కోరుకునే మెజారిటీ ప్రజల ప్రతినిధిగా అమెరికా పార్టీ నిలుస్తుందని మస్క్ ప్రకటించారు. అయితే, అమెరికా రాజకీయ వ్యవస్థలో మూడో పార్టీ ఎదుగుదలకు మొదటి నుంచీ అనేక అడ్డంకులు ఉన్నాయి.

ఈ రెండు పార్టీల ఆధిపత్యం అమెరికాలో నిరంతరంగా కొనసాగుతోంది.మూడో పార్టీకి పెద్దగా అవకాశాలు లేవు.దీనికి ప్రధాన కారణం అమెరికాలో 'ప్రథమ ప్రాధాన్య ఓటు' (ఫస్ట్ పాస్ట్‌దపోస్ట్ ) విధానం ఈ రెండు ప్రధాన పార్టీలు (డెమోక్రటిక్, రిపబ్లికన్) పెత్తనానికి బలమైన పునాదులు వేసింది. ఈ విధానంలో (51 శాతం) అత్యధిక ఓట్లు సాధించిన అభ్యర్థి విజేతగా నిలుస్తాడు, దీనివల్ల చిన్న పార్టీలకు గెలుపు కష్టతరం. అనేక ప్రజాస్వామ్య దేశాలు ఈ విధానాన్ని వదిలి,బహుళ పార్టీ వ్యవస్థలకు మారినప్పటికీ, అమెరికా మాత్రం ఇంకా ఈ మూస వ్యవస్థలోనే కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో, మస్క్ అమెరికా పార్టీ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం పెద్ద సవాలు.

**గతంలో మూడో పార్టీ ప్రయత్నాలు లేకపోలేదు:**

అమెరికా చరిత్రలో మూడో పార్టీలు అనేకం అవతరించాయి. పలు సందర్భాల్లో కొద్దిపాటి ప్రభావం చూపించినా, శాశ్వత విజయం మాత్రం సాధించలేదు. 1912లో అమెరికా మాజీ అధ్యక్షుడు రూజ్వెల్ట్ స్థాపించిన "ప్రోగ్రెసివ్ పార్టీ" రిపబ్లికన్ ఓట్లను చీల్చి, డెమోక్రట్ ఉడ్రో విల్సన్ విజయానికి దోహదపడింది.అలాగే రూజ్వెల్ట్ ప్రతిపాదించిన అనేక ఉన్నత ఆశయాలు,లక్ష్యాలు ... ఉదాహరణకు "కార్మిక హక్కులు", "అవినీతి నిరోధం" వంటి అంశాలను రిపబ్లికన్ అజెండాలో భాగం అయ్యాయి. 1992లో రాస్ పెరో రిఫార్మ్ పార్టీ 18.9 శాతం ఓట్లతో రాజకీయ చర్చలను "ఆర్థిక బాధ్యత" వైపు మళ్లించింది. 2000లో గ్రీన్ పార్టీ ప్రభావంతో డెమోక్రట్ అల్ గోర్ ఓడిపోయి, రిపబ్లికన్ జార్జ్ డబ్ల్యూ బుష్ గెలిచారు. ఈ ఉదాహరణలు మూడో పార్టీలు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసినప్పటికీ, వాటి శాశ్వత లక్ష్యం అధికారాన్ని మాత్రం చేర్చుకోలేదు.

**ఎలాన్ మస్క్ -: "అమెరికా పార్టీ": ప్రత్యేకతలు, సవాళ్లు:**

ఎలాన్ మస్క్ అమెరికా పార్టీ గత ప్రయత్నాల నుంచి భిన్నంగా నిలవడానికి అతని అపార ఆర్థిక వనరులు, సామాజిక మాధ్యమ వేదిక X ద్వారా ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేసే సామర్థ్యం ప్రధాన బలాలు. X



ప్లాట్‌ఫాం డేటా ప్రకారం, మస్క్ ట్వీట్లు రోజుకు సగటున 1015 మిలియన్ ఇంప్రెషన్లను సాధిస్తాయి. ఇది అతని రాజకీయ సందేశాలను వేగంగా వ్యాప్తి చేసే సామర్థ్యాన్ని సూచిస్తుంది. అయితే, అమెరికా పార్టీ జాతీయ స్థాయిలో పోటీ చేయాలంటే, 50 రాష్ట్రాల్లోనూ బ్యాలెట్ యాక్సెస్ (ఓటింగ్ హక్కు) పొందడం కీలకం. ఇందుకు రాష్ట్రాల వారీగా వేల సంతకాలు సేకరించాలి. ఇది ఆర్థికంగా, సంస్థాగతంగా సవాలుతో కూడుకున్న పని. అయితే ఎలాన్ మస్క్ ప్రపంచ కుబేరుడు కనుక, ఆయనకు ఆర్థిక వనరుల సమస్యలు లేదు.

**ఓటర్ల గణాంకాలు, రాజకీయ అవకాశాలు:**

అమెరికా ఓటర్లలో 3035 శాతం డెమోక్రట్లు, 2530 శాతం రిపబ్లికన్లు, 3540 శాతం స్వతంత్ర ఓటర్లుగా ఉన్నారు. "ప్యూ రీసెర్చ్ సెంటర్ " 2024 డేటా ప్రకారం చూస్తే, డెమోక్రట్ల లో 65 శాతం, రిపబ్లికన్లలో 70 శాతం పోలింగ్ లో పాల్గొంటారు, స్వతంత్ర ఓటర్లలో 55 శాతం మాత్రమే ఓటు వేస్తారు.కనుక ఇప్పుడు మస్క్ "అమెరికా పార్టీ ఈ స్వతంత్ర ఓటర్లను ఆకర్షించడం తోపాటు, రిపబ్లికన్, డెమోక్రాట్స్ ఓటర్ల ప్రాబల్యానికి గండి కొట్టే గలగాలి. అలాగే స్వతంత్ర ఓటర్లు కూడా అమెరికా రాజకీయాల్లో నిర్ణయాత్మక శక్తి కలిగి ఉన్నారు. మస్క్ పార్టీ వారిని కూడా ఆకర్షించడంలో విజయం సాధిస్తేనే ఆయన పార్టీ గణనీయమైన ప్రభావం చూపగలుగుతుంది. ఇదో పెద్ద ఛాలెంజ్. 2026 లో మధ్యంతర కాంగ్రెస్ ఎన్నికలు మస్క్ పార్టీకి పరీక్షగా నిలుస్తాయి. ఈ ఎన్నికల్లో గణనీయమైన సీట్లు మస్క్ సాధిస్తేనే, 2028 అధ్యక్ష ఎన్నికల్లో కింగ్‌మేకర్‌గా ఉన్నత స్థానం సంపాదించే అవకాశం ఉంటుంది.

**మస్క్ బలాలు, వ్యూహాలు:**

మస్క్ ఆర్థిక స్థోమత, సాంకేతిక దిగ్గజ సంస్థల సీఈఓ గా అతని ప్రజాదరణ, X ప్లాట్‌ఫాం ద్వారా సామాజిక ప్రభావం అతని ప్రధాన బలాలు. అతను రిపబ్లికన్ పార్టీలోని విభేదాలను వాడుకుని, స్వతంత్ర ఓటర్లను ఆకర్షించే వ్యూహం అవలంబించవచ్చు. సర్వేల ద్వారా ఓటర్ల ధోరణులను అర్థం చేసుకుని, లక్ష్యంగా ప్రచారం చేయడం మస్క్ విజయానికి కీలకం. ఉదాహరణకు, 2024 ఎన్నికల్లో స్వతంత్ర ఓటర్లు ట్రంప్‌కు 52 శాతం మద్దతు ఇచ్చారని గాలప్ సర్వే వెల్లడించింది, ఇది మస్క్‌కు సవాలును సూచిస్తుంది.

**సాంకేతికత, రాజకీయ సంస్కరణల పాత్ర:**

మస్క్ సాంకేతిక నైపుణ్యం అతని పార్టీకి ప్రచార వ్యూహాల్లో సరికొత్త ఒరవడిని తెచ్చిపెట్టవచ్చు. ఏఐ ఆధారిత ఓటర్ విశ్లేషణ, డిజిటల్ ప్రచారాలు, టార్గెటెడ్ సోషల్ మీడియా క్యాంపెయిన్‌లు అతని ప్రభావాన్ని పెంచగలవు. అయితే, రాజకీయ సంస్కరణలు లేకుండా మూడో పార్టీ విజయం సాధించటం కష్టం. ర్యాంక్డ్ ఛాయిస్ ఓటింగ్ (ఆర్ సీవీ) వంటి సంస్కరణలు అమలైతే, మూడో పార్టీలకు అవకాశాలు పెరుగుతాయి. మైనే, అలాస్కా వంటి రాష్ట్రాలు ఇప్పటికే (ఆర్ సీవీ) ని అమలు చేస్తున్నాయి, ఇది మస్క్‌కు ఆశాజనక సూచన,.

చివరిగా...ఎలాన్ మస్క్ అమెరికా పార్టీ రాజకీయ వ్యవస్థలో కొత్త శక్తిగా ఉద్భవించే సామర్థ్యం కలిగి ఉంది. కానీ రెండు పార్టీల ఆధిపత్యం, ఎన్నికల విధానం వంటి సవాళ్లు దాని ముందున్నాయి. మస్క్ ఆర్థిక బలం, సాంకేతిక నైపుణ్యం, సామాజిక మాధ్యమ ప్రభావంతో స్వతంత్ర ఓటర్లను ఆకర్షించగలిగితే, 2026, 2028 ఎన్నికల్లో కీలక పాత్ర పోషించవచ్చు. అయితే, గత చరిత్ర ఆధారంగా, శాశ్వత విజయం సాధించడం కష్టమైన లక్ష్యం. మస్క్ వ్యూహాత్మక ప్రణాళిక, సర్వేల వినియోగం, రాజకీయ సంస్కరణల మద్దతు దీనికి కీలకం కానుంది.

**డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.**
**9849328496**







* చల్లూరు జడ్పీహెచ్ఎస్ ఆదర్శణీయం
* బుధవారం బోధనలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**వీణవంక, జూలై 16(జర్నలిస్ట్ డైరీ)**

విభిన్న రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆదర్శణీయమని, ఆంగ్లంలో పట్టు సాధించేందుకు ఇక్కడ ప్రారంభించిన ఇంగ్లీష్ క్లబ్ ను జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మండలంలోని చల్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "బుధవారం బోధన" కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, పెయింటింగ్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులను అన్ని రంగాల్లోనూ తీర్చిదిద్దేందుకు చల్లూరు పాఠశాల ఉపాధ్యాయ బృందం తీసుకున్న చర్యలను అభినందించారు. ఇక్కడి విద్యార్థి ప్రపంచ వేదిక టెడ్ హెడ్ కార్యక్రమానికి ఎంపికవడం పట్ల అభినందించారు. వినూత్న రీతిలో జడ్పీహెచ్ఎస్ చల్లూరు పేరుతో వార్త ఛానల్ ప్రారంభించడాన్ని అభినందించారు. ఇలాంటి వినూత్న ఆలోచనలను ప్రతి పాఠశాలకు చేరవేయాలని, అన్ని పాఠశాలల్లోనూ ఇలాంటి విధానాలు అమలు చేయాలని అన్నారు. బుధవారం బోధన కార్యక్రమం అన్ని పాఠశాలల్లోనూ అమలు చేస్తున్నామని, ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాఠాలను ఉపాధ్యాయుల సమక్షంలో మరింతగా నేర్చుకోవచ్చని తెలిపారు. చల్లూర్ పాఠశాలలో ఇంగ్లీష్ క్లబ్ ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థిని ఆంగ్ల విద్యలో పట్టు సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నారని, జిల్లా వ్యాప్తంగా ఇంగ్లీష్ క్లబ్ లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. చల్లూరు విద్యార్థులు రూపొందించిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ పెయింటింగ్స్ ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని, ఈ ఎగ్జిబిషన్ ను తల్లిదండ్రులకు కూడా చూపించాలని అన్నారు. విద్యాశాఖ వివిధ కార్యక్రమాలపై విద్యా వాహిని యూట్యూబ్ ఛానల్ ని ఏర్పాటు చేశామని, ఈ ఛానల్ లో ప్రభుత్వ పాఠశాల కార్యక్రమాలు వీక్షించవచ్చని తెలిపారు. విద్యార్థులకు సందేశాత్మక చిత్రాలు చూపిస్తూ వాటిపై రివ్యూ రాయించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శోభారాణి, తహసీల్దార్ రజిత, ఎంపీడీవో శ్రీధర్, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమార్ చారి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలన



**వీణవంక, జూలై 15(జర్నలిస్ట్ డైరీ)**

వీణవంక మండలంలోని చల్లూర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. లబ్ధిదారు ఐలవేణి స్వరూప కుటుంబ సభ్యులతో మాట్లాడి నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకోవాలని నిర్మాణం దశను బట్టి వెంట వెంటనే ప్రభుత్వం నుండి సొమ్ము చెల్లిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రజిత, ఎంపీడీవో శ్రీధర్ ఉన్నారు.

# కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకం పేదలకు వరం

* 20 మంది లబ్ధిదారులకు చెక్కులు అందించిన పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 16 (జర్నలిస్ట్ డైరీ) :**

కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకం పేదలకు వరమని పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి మండలం పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హఫీజ్పేట్, చందానగర్, భారతి నగర్(పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా మంజూరైన రూ.20,02,320 ల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి ఆయన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. 20 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమైన విషయమని తెలియచేసారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్న లాగా నిలుస్తారని కొనియాడారు. నిరుపేదల ఆడా బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా, మానవతా దృక్పథంతో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగిందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పేదింటి వారి ఇండ్లలో సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలని సదుద్దేశంతో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్, అక్బర్ ఖాన్, ఎండీ ఇబ్రహీం, మల్లేష్ గుప్తా, రాజు నాయక్, నరేందర్ బల్లా, యూసఫ్, కాజా, సందీప్ రెడ్డి, మల్లేష్, గోపాల్ రావు, శివ, నరేష్, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# వరద నీటి కాలువ పనులను పరిశీలించిన పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 16 (జర్నలిస్ట్ డైరీ) :**

వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా రూ.1.50 కోట్ల నిధులతో వరద నీటి కాల్వ నిర్మాణం పనులను చేపట్టడం జరిగిందని పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి ఎనక్లేవ్ కాలనీ నుంచి బొల్లారం మెయిన్ రోడ్డు వరకు రూ.1.50 కోట్ల అంచనావ్యయంతో నూతనంగా నిర్మాణం చేపట్టిన వరద నీటి కాలువ నిర్మాణం పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. వరద నీరు కాల్వ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని, రాబోయే వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని పనులలో జాప్యం లేకుండా, వర్షాకాలం లోపు పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని తెలియచేసారు. త్వరలోనే వరద నీటి కాల్వ నిర్మాణం పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, పనులు త్వరితగతిన చేపట్టాలని, పనులలో వేగవంతం పెంచాలని, పనుల విషయంలో అలసత్వం ప్రదర్శించకూడదని, పనుల నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు తెలియచేసారు. వరద నీటి కాల్వ నిర్మాణం పనులపై అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఎన్నో ఏండ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుందని, చుట్టుపక్కల కాలనీవాసులకు ఎంతో మంది ప్రయాణికులకు, వాహనదారులకు సాంత్వన చేకూరునని తెలియచేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజలకు అన్ని రకాల మౌళికవసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, మౌళిక వసతులు కల్పించడంలో ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తకుండా చూస్తున్నాం అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారబోయిన రాజు యాదవ్, ఎండీ ఇబ్రహీం, మహ్మద్ కాజా, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘంకు నూతన కార్యవర్గం

* సభ్యులను అభినందించిన పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 16 (జర్నలిస్ట్ డైరీ) :**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్య వైశ్య సంఘంకు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీని మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి గాంధీ శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్ గుప్తా, అక్బర్ ఖాన్, నరేందర్ బల్లా, యూసఫ్, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్య వైశ్య సంఘం అంజయ్య నగర్ నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కైలాస సుధాకర్ గుప్తా, ఉపాధ్యక్షులు ఎల్లూరి బాల కిష్టయ్య గుప్తా, దాచ కృష్ణ గుప్తా, జనరల్ సెక్రటరీ కైలాస శ్రీనివాస్ గుప్తా, గౌరవ అధ్యక్షులు ఉడుత ప్రవీణ్ గుప్తా, కోశాధికారి కందూరి రవి కుమార్ గుప్తా, గౌరవ సలహాదారులు ఉరుకొండ సంతోష్ గుప్తా, ఉడుత దత్తు, ఉడుత శ్రీనివాస్, కందూర్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ

**వేములవాడ, జూలై 16 (జర్నలిస్ట్ డైరీ) :**

వేములవాడ పట్టణంలోని గౌడ సంక్షేమ సంఘం(సెటిలర్స్) ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండుగ జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి బోనాలను భక్తులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు ఎల్లాగౌడ్, ప్రధాన కార్యదర్శి వెంగళ శ్రీకాంత్ గౌడ్, గోపా పట్టణ అధ్యక్షులు దూలం సంపత్ గౌడ్, రవిచంద్ర గౌడ్, కరుణాకర్, పులి రాజు, వికృత్తి అంజయ్య గౌడ్, వెంకటేశ్వర్లు, అరుణాద్రి, బాలసాని తిరుపతి గౌడ్, మల్లేశం గౌడ్, రాం గోపాల్ గౌడ్, రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

# నిధులు రాహుల్ కు.. నీళ్లు చంద్రబాబుకు..

* బనకచర్లపై రేవంత్ అబద్ధం
* గురువు కోసం రేవంత్ దాసోహం
* ట్విట్టర్ వేదికగా ట్వీట్

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

ఢిల్లీలో జరిగిన రెండు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీపై మాజీ మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి ముసుగు వీడింది. నేటితే అసలు గుట్టు బయట పడింది. తెలంగాణ నిధులను రాహుల్ గాంధీకి, నీళ్లను చంద్రబాబు నాయుడికి ఇవ్వడానికి రేవంత్ రెడీ అయ్యారంటూ మండిపడ్డారు కేటీఆర్. ఈ రోజు జరిగిన మీటింగ్ లో అసలు బనకచర్ల ప్రస్తావన రాలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అసలు ఏపీ మొదటి ప్రతిపాదనే బనకచర్ల ప్రాజెక్ట్. కానీ రేవంత్ మీడియా ముందు అబద్ధం చెప్పాడు. తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాడు. గురుదక్షిణగా గోదావరి జలాలను అప్పచెప్పడం కోసమే రేవంత్ రెడ్డి ఇవన్నీ చేస్తున్నాడు అంటూ మండిపడ్డారు.

ఈ రోజుతో అసలు కోవర్టులు ఎవరో, తెలంగాణ కోసం కొట్లాడిన వారు ఎవరో తేలిపోయింది. నీ గురువుపై విశ్వాసం చూపించడానికి తెలంగాణ విధ్వంసం కావలసిందేనా.. ఇంకెందుకు రెండు రాష్ట్రాలు, ఇద్దరు ముఖ్యమంత్రులు. ఇక రేవంత్ రెడ్డికి జై తెలంగాణ అనాల్సిన బాధ ఉండదేమో అంటూ రాసుకొచ్చారు మాజీ మంత్రి కేటీఆర్. వాటా కంటే ఎక్కువ నీరు ఇస్తే మరో పోరాటం చేస్తామన్నారు కేటీఆర్.





# బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

* దేవాలయాల కమిటీ ప్రతినిధులకు చెక్కుల పంపిణీలో పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 16 (జర్నలిస్ట్ డైరీ) :**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినంను ఘనంగా నిర్వహించాలని పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. బోనాల పండుగను అంగరంగ వైభవంగా జరుపుకునేందుకు వీలుగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని 92 దేవాలయాలకు గాను మంజూరైన రూ.30,61,000 ల నిధులను చెక్కుల రూపేణ దేవాలయాల కమిటీ ప్రతినిధులకు కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి గాంధీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా కన్నుల పండుగ వాతావరణంలో అంగరంగ వైభవంగా బోనాలు జరుపుకోవాలని, అమ్మవారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకుంటున్నానని తెలియజేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశ్యంతో నియోజకవర్గంలోని ప్రతి గుడికి బోనాల నిధులు మంజూరయేలా కృషి చేశానని, బోనాలు అంగరంగ వైభవంగా జరుపుకునేలా బోనాలు నిర్వహించుకొనేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరుచేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాల ప్రజలు అంగరంగా వైభవంగ పండుగలు జరుపుకునేలా కృషి చేస్తున్నారని తెలియచేసారు. అన్ని రంగాలలో తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. బోనాల సందర్భంగా ప్రతి గుడి వద్ద అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేసి కన్నుల పండుగ వాతావరణంలో బోనాలు జరిగేలా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల వసతులు కలిపిస్తూ ప్రశాంత వాతావరణం కలిపించామని, బోనాలు ఎంతో అంగరంగ వైభవంగా జరిగేలా చూడలని అధికారులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, దేవాలయాల కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# బోనాల పండుగకు షాద్ నగర్ ఎమ్మెల్యేకు ఆహ్వానం

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 16 (జర్నలిస్ట్ డైరీ) :**

షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు భగత్ సింగ్ కాలనీలో వెలసిన కట్ట పోచమ్మ, కట్టమైసమ్మ ఆలయంలో ఈ నెల 17, 18 వ తేదీలలో బోనాల పండుగకు రావాలని బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఆయన నివాసంకు వెళ్లి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, ఆలయ కమిటీ గౌరవ సలహాదారులు నడికుడ యాదగిరి యాదవ్ లు మాట్లాడుతూ.. రేపు జరగబోయే బోనాల పండుగకు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, స్థానిక మాజీ వార్డ్ కౌన్సిలర్ నడికూడ సరిత యాదగిరి యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా కట్ట పోచమ్మ, కట్ట మైసమ్మ అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని అన్నారు. అదేవిధంగా ఆలయం ప్రాంగణంలో దాతల సహకారంతో నిర్మించిన అన్నదాన సత్రం భవనాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించనున్నారని, కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేను ఆహ్వానించిన వారిలో వార్డు కాంగ్రెస్ నాయకులు అర్జున్ లక్ష్మణ్, రోమియో రమేష్, చింతకొండపల్లి నరసింహ యాదవ్, సిద్దటం బీరయ్య, మంగలి సురేష్, సీసీ కెమెరాల శీను, మంగలి శ్రీను, పిప్పళ్ళ వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.



# జగన్ వర్క్ ఫ్రమ్ బెంగళూరు.. నెలకోసారి వచ్చి అల్లర్లు చేస్తారు..!

* వైఎస్ జగన్ పై మంత్రి నాదెండ్ల మనోహర్ ఫైర్..
* అవగాహన, బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు..
* ప్రజలు అధికారాన్ని ఐదేళ్లకు ఇస్తారు.. అది జగన్ మర్చిపోయారా?

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు మంత్రి నాదెండ్ల మనోహర్.. అవగాహన లేకుండా, బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు అంటూ ధ్వజమెత్తారు. ప్రజలు అధికారాన్ని ఐదేళ్లకు ఇస్తారు.. అది జగన్ మర్చిపోయారా? అని నాదెండ్ల ప్రశ్నించారు. ఇంతకాలం గుంతలు కూడా పూడ్చలేని నాయకుడు.. ఈ రోజు పాలన గురించిమాట్లాడుతున్నాడు అంటూ ఫైర్ అయ్యారు. మద్యపాన నిషేధం అంటారు.. కానీ, ఆ హామీ అమలు ఎందుకు కాలేదు అని నిలదీశారు. అయితే, ప్రజలు మాకు అధికారం అభివృద్ధి కోసం ఇచ్చారు.. బటన్‌లు ఎక్కువ నొక్కుతారని కాదు అంటూ ఎద్దేవా చేశారు..

దీపం 2 పథకంలో ఉచిత గ్యాస్ పంపిణీ వివరాలు వెల్లడించారు మంత్రి నాదెండ్ల మనోహర్.. మొదటి విడతలో 97 లక్షల మందికి గ్యాస్ పంపిణీ చేశాం.. రూ.846 కోట్లు ఖర్చు చేశాం. .రెండో విడతలో 91.10 లక్షల మందికి పంపిణీ చేశాం.. రూ. 712 కోట్లు ఖర్చయ్యాయి అని వివరించారు. రైతుల పట్ల ప్రేమ ఉన్నట్టు మాట్లాడే జగన్.. రూ.1600 కోట్ల బకాయిలు ఎగ్గొట్టి ఎలా వెళ్లిపోయారు అంటూ ప్రశ్నించారు. జగన్ పాలనలో ధాన్యం రైతులకు నరకమే చూపించారు.. గోదావరి జిల్లాలో క్రాప్ హాలిడే ప్రకటించారు అని తీవ్రంగా విమర్శించారు. పర్యటనల పేరుతో రాష్ట్రంలో అలజడులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు.. జగన్ వర్క్ ఫ్రమ్ బెంగళూరు చేస్తూ.. నెలకోసారి వచ్చి అల్లర్లు చేస్తారు అని ఆరోపించారు.. పవిత్రమైన పంటను రోడ్డుపై వేసి.. ట్రాక్టర్లతో తొక్కించాల్సిన అవసరం ఏంటి? అని ప్రశ్నించారు.. జగన్ పాలనపై ప్రజలే తీర్పు చెప్పారు.. అందుకే ఆయన పార్టీని 11 సీట్లకే పరిమితం చేశారని వ్యాఖ్యానించారు మంత్రి నాదెండ్ల మనోహర్.



# 'తల్లికి వందనం' అమ్మకు వద్దు.. నాన్నకు ఇవ్వండి..! చిన్నారుల విజ్ఞప్తి

* తల్లికి వందనం సొమ్ము మా అమ్మకు ఇవ్వొద్దు..
* మా చదువు, పోషణ చూస్తోన్న మా నాన్నకే ఇవ్వండి..
* అధికారులకు ఇద్దరు చిన్నారుల విజ్ఞప్తి..

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**

ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం.. విద్యార్థుల బాధ్యతను తీసుకుంది.. ఓ కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా.. తల్లికి వందనం పథకం కింద.. అందరికీ ఆర్థిక సాయం చేస్తోంది ప్రభుత్వం.. ఇప్పటికే విద్యార్థుల తల్లుల ఖాతాలో ఈ సొమ్ము జమ చేశారు.. అయితే, తల్లికి వందనం సొమ్ము మా అమ్మకు ఇవ్వొద్దు.. నాన్నకు ఇవ్వండి అంటూ ఇద్దరు చిన్నారులు అధికారులను ఆశ్రయించడం చర్చగా మారింది..

తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం బొబ్బిలంక గ్రామంలో అక్కాచెల్లెళ్ల వినూత్న ఆలోచనతో అధికారులు ఆశ్చర్యానికి గురయ్యారు.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లికి వందన పథకం అమ్మ నుంచి పథకం ద్వారా వచ్చే డబ్బులు మా నాన్నకు ఇవ్వండి అంటూ అక్కాచెల్లెళ్లు అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. ఐదేళ్లుగా నాన్న వద్ద ఉంటున్నామని.. తల్లి తమను వదిలి వెళ్లిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.. అంతేకాదు, ప్రతిసారి మాకు రావాల్సిన ప్రభుత్వ పథకాలు అమ్మకే వెళ్తున్నాయి.. కానీ, మా చదువుకు, అవసరాల కోసం ఎన్నిసార్లు అడిగినా డబ్బులు ఇవ్వడం లేదంటూ ఆవేదన చెందారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం, పీజీఆర్ఎస్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ వద్ద కూడా అర్జీలను ఇచ్చామని బాధిత అక్కా చెల్లెలు వాపోయారు. మరి విద్యార్థినుల అభ్యర్థనపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి..

# కావాలనే నా సెక్యూరిటీ తగ్గించారు: వైఎస్ జగన్

**జర్నలిస్ట్ డైరీ, తాడేపల్లి:**

చంద్రబాబు ప్రతీ ఆలోచనలోనూ కుట్రే ఉంటుందని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్. కుట్రలతోనే తన పర్యటనల్లో కావాలని ఉద్రిక్తతలు.. తన సెక్యూరిటీ తగ్గించారని వైఎస్ జగన్ చెప్పుకొచ్చారు. చంద్రబాబు ఆదేశాలతోనే పోలీసులు మాకు సహకరించలేదు.. జెడ్ ప్లస్ కేటగిరి సెక్యూరిటీ ఉన్నప్పటికీ ఇవ్వలేదు అంటూ మండిపడ్డారు.

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు రాజకీయ పార్టీలకు ఉండదా?. ప్రజలను చైతన్యవంతుల్ని చేయడం, మీటింగ్‌లు పెట్టుకోవడం.. ఇవన్నీ హక్కులే కదా. మరి రాజకీయ పార్టీకి ఉండాల్సిన మౌలిక హక్కులు నలభై ఏళ్ల రాజకీయానుభవం ఉన్న చంద్రబాబుకి తెలీదా?. కుట్రలతోనే నా పర్యటనల్లో ఉద్రికత్తలు చోటుచేసుకుంటున్నాయి. చంద్రబాబు ఆదేశాలతోనే పోలీసులు మాకు సహకరించలేదు. నాకు జెడ్ ప్లస్ కేటగిరి సెక్యూరిటీ ఉన్నప్పటికీ ఇవ్వడం లేదు. చంద్రబాబుకు నచ్చినప్పుడు సెక్యూరిటీ ఇస్తాడు.. ఇష్టం లేకపోతే సెక్యూరిటీ ఇవ్వడు అని తెలిపారు.

పెదనలో సభ పెట్టిన నేతలందరిపై కేసులు పెట్టారు. నా పర్యటనలు అయ్యాక తప్పుడు కేసులు పెడుతున్నారు. మిర్చి యార్డుకు వెళ్లి రైతులకు సంఘీభావం తెలపడం తప్పా?. పొగాకు రైతులకు సంఘీభావంగా వెళ్తే కేసులు పెట్టారు. మా పార్టీ కార్యకర్త కురుబ లింగయ్యను చంపి, మా పార్టీ నేత తోపుదుర్తిపై కేసు పెట్టారు. మా వాళ్లను మేం పరామర్శించినా కేసులు పెడుతున్నారు. మళ్లీ చంద్రబాబే దాన వీర కర్ణ సినిమా రేంజ్‌లో యాక్టింగ్ చేస్తున్నారు. చంద్రబాబు యాక్టింగ్‌లో ఎన్టీఆర్ యాక్టింగ్ కూడా దిగదుడుపే' అని సెటైర్లు వేశారు.

# గోదావరి జలాలు, పోలవరం-బనకచర్ల పై జగన్ కీలక వ్యాఖ్యలు..

* గోదావరి, పోలవరం - బనకచర్ల ప్రాజెక్టుపై జగన్ కీలక వ్యాఖ్యలు..
* పొరుగు రాష్ట్రాలు చేపట్టిన ప్రాజెక్టులతో మిగులు నీటి లభ్యత ప్రశ్నార్థకం..

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**



ఏపీ, తెలంగాణ మధ్య కొనసాగుతోన్న జల వివాదాలపై కేంద్ర జలశక్తి మంత్రి ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశమైన చర్చించిన వేళ.. గోదావరి జలాలు, పోలవరం - బనకచర్ల ప్రాజెక్టుపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు.. పోలవరం ప్రాజెక్టు మరియు గోదావరి జలాల సమస్యకు సంబంధించి స్పష్టంగా అర్థం చేసుకోవలసిన ముఖ్యమైన విషయం ఉందన్న ఆయన.. ఓవైపు కేంద్ర ప్రభుత్వం ఇందిరా సాగర్ ప్రాజెక్టు పురోగతిని అడ్డుకుంది.. గోదావరి నదికి చెందిన అనేక ప్రధాన ఉపనదులు ఛత్తీస్‌గఢ్‌లోని ప్రాణహిత, ఇంద్రావతి మరియు శబరి వంటివి కేంద్ర సహకారంతో పొరుగు రాష్ట్రాలు చేపట్టిన ప్రాజెక్టుల వల్ల మిగులు నీటి లభ్యత ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందన్నారు..

గోదావరికి అతిపెద్ద ఉపనది అయిన ప్రాణహిత నదిని ఎగువన ఉపయోగిస్తున్నారు.. ఇంద్రావతిప్రాణహితను ఒక జాతీయ ప్రాజెక్టుగా చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్‌కు 50 వేల కోట్లు కేటాయించింది. ఇది పోలవరం వద్ద దిగువకు గూడవల్లి వద్ద గోదావరి మిగులు జలాల లభ్యతను ప్రశ్నార్థకం చేస్తుందన్నారు. ఇక, అత్యంత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే పోలవరం దారి మళ్లింపు కోసం ఏదైనా మిగులు జలాలు అందుబాటులో ఉంటాయా? అని ప్రశ్నించారు జగన్.. రెండోది పోలవరం ఆనకట్ట ఎత్తు విషయాల చంద్రబాబు రాజీ పడ్డారని విమర్శించారు.. మొదట ఆమోదించబడిన ఎత్తు 45.72 మీటర్లు అయితే, దానిని 41.15 మీటర్లకు పరిమితం చేయడానికి చంద్రబాబు అంగీకరించారు.. ఆనకట్ట ఎత్తును 45.72 మీటర్లకు పెంచకుండా.. ప్రాజెక్టులో తగినంత నీటిని నిల్వ చేయలేరన్నారు.. నీటిని ఇతర ప్రాంతాలకు మళ్లించడం కూడా సాధ్యం కాదన్నారు జగన్.

పోలవరం పునరావాసం మరియు పునరావాస ప్యాకేజీకి అవసరమైన అదనపు 15 వేల కోట్ల నిధులను విడుదల చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించకపోతే, రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి ఈ నిధులను సమకూర్చుకోవాలని సూచించారు జగన్.. అప్పుడే ఆనకట్టను మొదట అనుక్కున విధంగా పూర్తి చేసే అవకాశం ఉంటుందన్నారు.. పోలవరం పూర్తి నిల్వ సామర్థ్యాన్ని నిర్ధారించకుండా బనకచర్ల ప్రాజెక్టు గురించి తొందరపడటం ఆర్థికంగా నష్టం జరుగుతుందన్నారు వైఎస్ జగన్.. తగినంత నీరు లేని ప్రాజెక్టుకు 80,000 కోట్లు ఖర్చు చేయడం ప్రజాధనాన్ని వృథా చేయడమే అవుతుందన్నారు.. ఈ సమస్యలన్నింటినీ పూర్తిగా అధ్యయనం చేసి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్..

# కుమారుడిని చంపి.. కాలువలో పూడ్చి

* క్రోసూరు మండలం ఎర్రబాలెంలో దారుణం

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**



క్రోసూరు మండలం ఎర్రబాలెం గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. తండ్రి తన కుమారుడిని చంపి కాలువలో పూడ్చివేసిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసుల కథనం ప్రకారం.. అచ్చంపేట మండలం పుట్లగూడెం గ్రామానికి చెందిన భూకా వెంకటేశ్వర్లునాయక్, తన కుటుంబంతో మూడునెలల కిందట జీవాలు మేపేందుకు ఎర్రబాలెం వచ్చాడు. పొలాల్లోనే తాత్కాలిక గుడారం వేసుకుని ఉంటున్నారు. వెంకటేశ్వర్లు నాయక్ 20 ఏళ్ల కిందట కోటేశ్వరమ్మబాయిని వివాహం చేసుకోగా.. వారికి ఇద్దరు మగ సంతానం. కొంతకాలానికి భార్యభర్త మధ్య వివాదం తలెత్తడంతో విడాకులు తీసుకున్నారు. అనంతరం ప్రమీలా బాయిని రెండో వివాహం చేసుకున్నాడు. వీరికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. మొదటి భార్య కుమారుడు మంగ్యానాయక్ (19) కూడా తండ్రి వద్దనే ఉంటున్నాడు. అతడికి ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందనే కారణంగా ఈనెల 3వ తేదీ రాత్రి నిద్రిస్తున్న కుమారుడు మంగ్యానాయక్ తలపై గొడ్డలితో మోది చంపేసి, గుట్టుచప్పుడు కాకుండా మృతదేహాన్ని సమీపంలోని కాలువలో పూడ్చి వేశాడు. మంగ్యానాయక్ కనిపించకపోవడంతో బంధువులకు అనుమానం వచ్చి క్రోసూరు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు గ్రామానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా విషయం వెలుగుచూసింది. కోటేశ్వరమ్మబాయి, బంధువులు ఎర్రబాలెం చేరుకున్నారు. పోలీసులు మంగళవారం మధ్యాహ్నం మృతదేహాన్ని వెలికితీయించి, అక్కడే వైద్యులతో పోస్టుమార్టం నిర్వహించారు. ఈక్రమంలో పోలీసులు జీపులో తరలిస్తున్న నిందితుడిని అడ్డుకునే ప్రయత్నం బంధువులు చేశారు. అచ్చంపేట, క్రోసూరు సీఐలు శ్రీనివాసరావు, సురేష్ విచారణ చేపట్టారు.

**మద్యం మత్తులో ఉన్మాదిగా మారి..**

వెంకటేశ్వర్లు నాయక్ మద్యం మత్తులో ఉన్మాదిలా వ్యవహరిస్తున్నాడని, అతడు నేరప్రవృత్తి కలిగిన వ్యక్తి అని మొదటి భార్య కోటేశ్వరమ్మబాయి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ అతడిపై గతంలోనూ హత్యాయత్నం కేసులు ఉన్నాయని ఆరోపించింది. అయిదుగురు సమీప బంధువుల మృతికి కారణమయ్యాడన్నారు. తన కుమారుడిని హత్య చేసిన అతడిని కఠినంగా శిక్షించాలని వేడుకుంది. సీఐ సురేష్ మాట్లాడుతూ నిందితుడు 2014లో తల్లిని చంపినట్లు ఆరోపణలు రావడంతో అచ్చంపేట పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైందని, అయితే సాక్ష్యాధారాలు లేనందున కోర్టు కేసు కొట్టివేసిందన్నారు. పుట్టగూడెంలో పొరుగింటి వారితో గొడవ పడగా 2024లో మరో కేసు నమోదైందన్నారు.

# మరో నారాయణ విద్యార్థి ఆత్మహత్య

**జర్నలిస్ట్ డైరీ, విజయవాడ:**

నారాయణ కాలేజీలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. భవానీపురం నారాయణ కాలేజీలో జీవన్ సాయి చదువుతున్నాడు. అయితే,ఈ క్రమంలో మార్కులు తక్కువ వచ్చాయని జీవన్ సాయిని కాలేజీ లెక్చరర్ కొట్టాడు. దీంతో మనస్తాపానికి గురైన జీవన్ సాయి ఆత్మహత్య చేసుకున్నాడు. విద్యార్థి ఆత్మహత్యపై సమాచారం అందుకున్న భవానిపురం పోలీసులు కేసులు నమోదు చేశారు. తన కుమారుడి మరణానికి నారాయణ కాలేజీ యాజమాన్యమే కారణమని విద్యార్థి తల్లి శిరీష కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. నాబిడ్డను అందరి ముందు కొట్టారు. నా కొడుకు మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. జీవన్ సాయి ఆత్మహత్యపై భవానిపురం నారాయణ కాలేజ్ వద్ద విద్యార్థి సంఘాల ఆందోళన చేపట్టాయి. లెక్చరర్ కొట్టడంతో మనోవేదనకు గురై ఆత్మ చేసుకున్న విద్యార్థి ఏమీ పట్టనట్లు కాలేజీ యాజమాన్యం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. కాలేజీపై కేసు నమోదు చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి.

* ఏపీ లిక్కర్ స్కాం కేసులో సిట్ దూకుడు..
* విచారణను వేగవంతం చేసిన సిట్..
* ప్రైమరీ ఛార్జ్ షీట్ దాఖలు చేయడానికి కసరత్తు..
* మరోవైపు కీలక అరెస్ట్ కు సిద్ధం అవుతున్నట్టుగా ప్రచారం..

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**




ఏపీ లిక్కర్ స్కాంపై సిట్ అధికారులు విచారణను వేగవంతం చేశారు. కేసుకు సంబంధించి ప్రైమరీ ఛార్జ్ షీట్ దాఖలు చేయడానికి ఒకవైపున కసరత్తులు చేస్తున్న అధికారులు.. మరోవైపున సేకరించిన సమాచారం ఆధారంగా నిందితులను కూడా అరెస్టు చేయటానికి రంగం సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే లిక్కర్ స్కామ్‌కు సంబంధించి 40 మందిని నిందితులుగా చేర్చిన సిట్ 11 మందిని అరెస్టు చేసింది.. ఇందులో గత ప్రభుత్వ హయాంలో కీలకంగా వ్యవహరించిన రిటైర్డ్ ఐఏఎస్ ధనుంజయ రెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆయన అనుచర వర్గం రాజ్ కేశిరెడ్డి ఉన్నారు. వీరితో పాటు విజయసాయిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డిలను కూడా సిట్ నిందితులుగా చేర్చింది. కేసులో ఒకసారి విచారణకు హాజరైన విజయసాయి రెడ్డి మరోసారి విచారణకు రావాలని సిట్ నోటీసులు ఇవ్వగా ఆయన తర్వాత వస్తానని గైర్హాజరయ్యారు. మరోవైపు, వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి ఈ కేసులో తనకు ముందస్తు బెయిలు ఇవ్వాలని ఏపీ హైకోర్టును మొదట ఆశ్రయించారు. ఆ తర్వాత సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించారు.. సుప్రీంకోర్టు తిరిగి హైకోర్టుకు వెళ్లాలని సూచించడంతో హైకోర్టుకు వచ్చిన ఆయనకు చుక్కెదురైంది. మిథున్ రెడ్డి ముందస్తు బెయిలు పిటిషన్ ఏపీ హైకోర్టు డిస్మిస్ చేసింది. ఇది జరిగిన వెంటనే సిట్ అధికారులు అప్రమత్తమై విదేశాలకు మిథున్ రెడ్డి వెళ్లకుండా లుక్అవుట్ సర్క్యులర్ నోటీసులు జారీ చేశారు. ఆయనపై సిట్ అధికారులు నిఘా పెట్టినట్టుగా సమాచారం. మిథున్ రెడ్డి పిటిషన్ విచారణ సమయంలో కూడా సిట్ అధికారులు కోర్టుకి కొన్ని కీలక వివరాలు తెలిపారు. స్కామ్‌లో కొంత డబ్బు మిథున్ రెడ్డికి సంబంధించిన కంపెనీలకు వెళ్లినట్టుగా ఆధారాలు ఉన్నట్టుగా కోర్టుకు తెలిపారు. స్కాంలో మిథున రెడ్డి పాత్ర ఉందని పదే పదే చెప్పిన సిట్ ఇప్పుడు ఆయనను అరెస్ట్ చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నట్టుగా తెలుస్తోంది.

లిక్కర్స్ స్కాం కేసుకు సంబంధించి సిట్ అధికారులు విచారణను కొలిక్కి తీసుకొచ్చే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇప్పటికే అరెస్టు అయిన కేసులో ఏ1 రాజ్ కేశిరెడ్డి అరెస్టై ఈనెల 22తో 90 రోజులు పూర్తి చేసుకోనున్నారు. ఆ తర్వాత వారం రోజులు వ్యవధిలో మరి కొంతమంది నిందితులు కూడా అరెస్టు జరిగి 90 రోజులు పూర్తవుతుంది. ఈలోపుగా ఛార్జిషీట్ దాఖలు చేయకపోతే వీళ్ళందరికి బెయిల్ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి తుదిదశకు కేసును తీసుకెళ్లే ప్రయత్నాల్లో భాగంగా మిథున్ రెడ్డి మీద కూడా పోలీసులు ఫోకస్ పెట్టి ఛార్జ్ షీట్ దాఖలు చేసేలోగా అరెస్ట్ చేస్తారనే చర్చ జరుగుతుంది. అందులో భాగంగానే ఆయనపై లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారని.. ఆయనకు కదలికలను గమనిస్తున్నారని సమాచారం. ప్రస్తుతం ప్రైమరీ ఛార్జి షీట్ దాఖలు చేసి తర్వాత ఇంకా కొంత మందిని నిందితులుగా అదనంగా చేర్చడంతో పాటు అరెస్టులు కూడా ఉంటాయి.. కాబట్టి వాటితో కలిపి ఫైనల్ ఛార్జిషీట్ వేయటం ద్వారా కేసు దర్యాప్తును ముగించాలని అధికారులు చూస్తున్నారు.. మిథున్ రెడ్డి అరెస్టు తర్వాత మరింత వేగంగా.. మిగతా వారి పాత్రను గుర్తించవచ్చే ఆలోచనలో సిట్ ఉంది.

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**




ఆంధ్రా రాజకీయాల్లో త్వరలోనే మరో సంచలనం నమోదయ్యేలా కనిపిస్తోంది. ఇప్పటికే.. ఏపీ పాలిటిక్స్‌లో లిక్కర్ స్కామ్ సృష్టించిన ప్రకంపనలు అంతా ఇంతా కావు. ఇప్పుడిదే లిక్కర్ స్కామ్ కేసులో.. వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ని హైకోర్టు కొట్టేసింది. లిక్కర్ స్కామ్ కేసులో మిథున్ రెడ్డి ఏ4 నిందితుడిగా ఉన్నారు.

**మిథున్ రెడ్డిపై లుక్ అవుట్ నోటీసులు జారీ చేయని సిట్**

ఎంపీ మిథున్ రెడ్డి ప్రస్తుతం విదేశాల్లో ఉన్నారు. ఆయన విషయంలో సిట్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారనే చర్చ జరుగుతోంది. మిథున్ రెడ్డిపై.. సిట్ లుక్ అవుట్ నోటీసులు జారీ చేయలేదు. వచ్చే వారం పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఆయన పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనేందుకు వచ్చినప్పుడు.. అరెస్ట్ చేస్తారనే ప్రచారం జరుగుతోంది.

**వైసీపీ హయాంలో మిథున్ రెడ్డి కీలక పాత్ర**

ఏపీలో మద్యం ఆర్డర్లు, సప్లై చైన్‌లో.. ఆన్‌లైన్ పద్ధతి ద్వారా పారదర్శకంగా ఉండేదని.. వైసీపీ హయాంలో దానిని మాన్యువల్ విధానంలోకి తీసుకురావడంలో.. ఎంపీ మిథున్ రెడ్డి కీలక పాత్ర పోషించారని.. సీఐడీ తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా హైకోర్టులో వాదనలు వినిపించారు. దాంతో.. లావాదేవీలను తన నియంత్రణలోకి తీసుకున్నారన్నారు. మదుపులు అందిన కంపెనీలకే.. మద్యం సప్లై చేసేందుకు అనుమతులు ఇచ్చారని తెలిపారు.

**మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ డిస్మిస్**

లిక్కర్ స్కామ్ ద్వారా ఏపీ ప్రభుత్వ ఖజానాకు 3500 కోట్ల నష్టం జరిగినట్లు చెబుతున్నారు. ఆ సొమ్మును మళ్లించడంలో మిథున్ రెడ్డి పాత్రే కీలకమనే ఆరోపణలున్నాయి. ఈ కుంభకోణానికి వ్యూహరచన, అమలులో.. మిథున్ రెడ్డే మాస్టర్ మైండ్ అంటూ.. సాక్షులు వాంగ్మూలం ఇచ్చినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి పక్కా ఆధారాలు కూడా దొరికినట్లు సమాచారం. ఎంపీ పదవిని దుర్వినియోగం చేయడమే కాదు.. లిక్కర్ స్కామ్‌లో విచారణకు కూడా మిథున్ రెడ్డి సహకరించడం లేదని హైకోర్టులో వాదించారు లాయర్. మిథున్ రెడ్డికి నేర చరిత్ర ఉందని, ఆయనపై 8 కేసులు నమోదయ్యాయని.. అందువల్ల ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టేయాలని కోరారు.

**మిథున్ రెడ్డిని అరెస్ట్ చేస్తారంటూ ప్రచారం**

మిథున్‌రెడ్డి తరపున సీనియర్ లాయర్ నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన లిక్కర్ పాలసీతో.. ఆయనకు సంబంధం లేదని వాదించారు. షరతులతో కూడిన ముందస్తు బెయిలివ్వాలని కోరారు. అయితే.. మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేస్తూ.. హైకోర్టు తీర్పు వెలువరించింది. దాంతో.. లిక్కర్ స్కామ్‌లో నెక్స్ట్ అరెస్ట్ కాబోయేది.. మిథున్ రెడ్డేనన్న చర్చ జరుగుతోంది. ఇది.. ఏపీ రాజకీయ వర్గాలను ఊపేస్తోంది.



ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో టెస్టులో ఏడు వికెట్లు పడగొట్టిన టీమ్ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా (Jasprit Bumrah) (901) టెస్టు ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. రెండో స్థానంలో ఉన్న కగిసో రబాడ (851) బుమ్రాకు మధ్య 50 రేటింగ్ పాయింట్ల వ్యత్యాసం ఉంది. వెస్టిండీస్‌తో జరిగిన పింక్ బాల్ టెస్టులో హ్యాట్రిక్ సహా ఆరు వికెట్లు తీసిన ఆసీస్ పేసర్ స్కాట్ బోలాండ్ ఆరు స్థానాలు ఎగబాకాడు. ఈ క్రమంలో బోలాండ్ ఆరో స్థానంలో నిలిచి కెరీర్‌లో బెస్ట్ ర్యాంకు అందుకున్నాడు. ఆస్ట్రేలియా బౌలర్లు పాట్ కమిన్స్ (3వ), హేజిల్‌వుడ్ (4వ), నాథన్ లైయన్ (8వ), మిచెల్ స్టార్క్ (10వ) స్థానాల్లో కొనసాగుతున్నారు. దీంతో టాప్-10లో ఐదుగురు ఆస్ట్రేలియా బౌలర్లు ఉన్నట్లయింది. ఆసీస్‌తో జరిగిన డే/నైట్ టెస్టులో ఎనిమిది వికెట్లు తీసిన విండీస్ ఫాస్ట్‌బౌలర్ షమార్ జోసెఫ్ 15 స్థానాలు ఎగబాకి 14వ ర్యాంకులో నిలిచాడు. లార్డ్స్ టెస్టులో నాలుగు వికెట్లు తీసిన భారత స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్ 12 స్థానాలు మెరుగై 46వ ర్యాంకుకు చేరుకున్నాడు.
బ్యాటింగ్ ర్యాంకింగ్స్ విషయానికొస్తే.. ఇంగ్లాండ్ బ్యాటర్ జో రూట్ (888) తిరిగి అగ్రస్థానానికి చేరుకున్నాడు. భారత్‌తో జరిగిన మూడో టెస్టులో రూట్ (104, 40) రాణించిన సంగతి తెలిసిందే. హ్యారీ బ్రూక్ (862) మూడో స్థానానికి పడిపోగా.. కేన్ విలియమ్సన్ (867) రెండో ప్లేస్‌కు చేరుకున్నాడు. యశస్వి జైస్వాల్ (801)ను వెనక్కినెట్టి స్టీవ్ స్మిత్ (816) నాలుగో స్థానంలో నిలిచాడు. రిషభ్ పంత్ ఒక స్థానం డౌన్ అయి ఎనిమిదో స్థానానికి, శుభ్‌మన్ గిల్ మూడు స్థానాలు దిగజారి తొమ్మిదో ర్యాంక్‌కు పడిపోయారు. రవీంద్ర



## సిరాజ్ 3 సిక్సులతో గెలిపిస్తాడని మా నాన్న భావించారు: అశ్విన్

లార్డ్స్ టెస్టులో భారత్ ఓటమి చెందినా ఆఖరి వరుస బ్యాటర్ల పోరాటం గుర్తుండిపోతుంది. రవీంద్ర జడేజా, నితీశ్ కుమార్ రెడ్డి, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ కలిసి దాదాపు 50 ఓవర్లపాటు ఇంగ్లాండ్ బౌలర్లను విసిగించారు. బషీర్ బౌలింగ్‌లో సిరాజ్ దురదృష్టవశాత్తూ బౌల్డ్‌గా వెనుదిరిగాడు. అప్పటికి అతడు 30 బంతుల్లో 4 పరుగులు చేశాడు. చివరికి టీమ్ఇండియా 22 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ క్రమంలో భారత మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ (Ashwin) ఓ ఆసక్తికర విషయాన్ని వెల్లడించాడు. తన తండ్రి మాత్రం సిరాజ్ మూడు సిక్సులు కొట్టి గెలిపిస్తాడని నమ్మకంగా చెప్పారని గుర్తు చేసుకున్నాడు. ఓ ఎండ్ నుంచి బెన్ స్టోక్స్ అద్భుతంగా బంతులేశాడని అశ్విన్ పేర్కొన్నాడు.

''బెన్ స్టోక్స్ బౌలింగ్ గురించి మా నాన్నతో డిస్కస్ చేశా. కానీ, ఆయన మాత్రం సిరాజ్ మూడు సిక్సులు కొట్టి భారత్‌ను గెలిపిస్తాడని నమ్మకంగా చెప్పారు. మీరు జోక్ చేయడం ఆపండని చెప్పా. బెన్ స్టోక్స్‌ను చూడండి రెండు ఎండ్‌ల నుంచి అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఒక స్పెల్‌లో 9.2 ఓవర్లు, మరొకదాంట్లో 10 ఓవర్లు వేశాడు. దాదాపు 135 నుంచి 140 కి.మీ వేగంతో విసిరాడు'' అని అశ్విన్ వ్యాఖ్యానించాడు.

### రూట్, క్రాలీపై ప్రశంసలు

''ఇంగ్లాండ్, భారత్ అద్భుతంగా పోరాడాయి. ఇటీవల చూసిన వాటిల్లో ఇదొక సూపర్ మ్యాచ్. ఇరు జట్లూ సమంగా ఆడాయి. కానీ, భారత్‌కు కాస్త లక్ కలిసిరాలేదు. చివర్లో సిరాజ్ ఔటైన తర్వాత జాక్ క్రాలీ, రూట్ పరామర్శించిన విధానం బాగుంది. సిరాజ్ భుజాలపై చేతులేసి మరీ ఓదార్చారు. టెస్టు క్రికెట్‌కు ఉన్న సౌందర్యం ఇదే కదా. మైదానంలో ఎంత పోరాడినా.. ఒక్కసారి మ్యాచ్ ముగిసిన తర్వాత ఇలానే ఉండాలి. '' అని అశ్విన్ వ్యాఖ్యానించాడు.

క్రికెట్ ఎంతోమంది ఎడమచేతి వాటం బౌలర్లను చూసింది. కానీ అతడి శైలి వేరు. ఆ దూకుడే వేరు. రనప్ మామూలుగానే అనిపిస్తుంది. వేగం కూడా ఎక్కువేం కాదు. కానీ ఫలితం మాత్రం అనూహ్యంగా ఉంటుంది. ఆఫ్‌సైడ్ వెళ్తుంది అనుకున్న బంతి లోపలికి ఇన్‌స్వింగ్ అయి వికెట్లను కూల్చేస్తుంది. ఇన్ స్వింగర్‌కు సిద్ధమైతే ఔట్ స్వింగర్ బ్యాటర్‌ను అయోమయానికి గురి చేస్తుంది. ఇక బుల్లెట్ యార్కర్లకు స్టంప్స్ గాల్లోకి లేవాల్సిందే! అతడి బౌలింగ్‌ను రీప్లేలో చూస్తే కదులుతున్న కవిత్వం లాగే ఉంటుంది. మిచెల్ స్టార్క్ గురించే ఈ ఉపోద్ఘాతమంతా! మెక్‌గ్రాత్ స్థిరత్వం.. బ్రెట్‌లీ వేగం కలబోసిన ఈ ఆస్ట్రేలియా పేసర్.. వెస్టిండీస్‌తో మూడో టెస్టులో అసాధారణ బౌలింగ్‌తో అదరగొట్టాడు. వందో టెస్టులో 400 వికెట్ల మైలురాయి దాటి ఈ టెస్టును చిరస్మరణీయం చేసుకున్నాడు.

2011 న్యూజిలాండ్‌పై తొలి టెస్టు ఆడిన స్టార్క్.. ఆరంభం నుంచి ఆకట్టుకున్నాడు. అదిరే బౌలింగ్‌తో స్టార్లతో కూడిన ఆసీస్ లైనప్‌లో తన ప్రత్యేకతను చాటుకున్నాడు. తక్కువ కాలంలోనే ప్రధాన బౌలర్‌గా ఎదిగాడు. నియంత్రణతో కూడిన కచ్చితత్వంతో అనుకున్న ప్రదేశంలో బంతిని వేయడంలో స్టార్క్ దిట్ట. ఇన్‌స్వింగింగ్ యార్కర్ అతడి అమ్ములపొదిలో ప్రధాన అస్త్రం. అందరూ ఉపయోగించేది ఒక బంతినే. కానీ స్టార్క్ చేతికొచ్చేసరికి ఆ బంతే ఏదో మాయ చేస్తుంది. అతడు చెప్పినట్లే వింటుంది. అరంగేట్రం నుంచి గాయాల కారణంగా స్టార్క్ చాలా ఏళ్లు టెస్టు మ్యాచ్ ఆడకుండా లేడు. 2023లో మాత్రమే ఒకసారి గాయంతో దూరమయ్యాడు. స్థిరత్వానికి చిరునామాగా ఉండే స్టార్క్.. ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే 20సార్లు వికెట్ పడగొట్టాడు. ఓపెనర్ల వికెట్లే అతడి ఖాతాలో 107 ఉన్నాయి. ముఖ్యంగా ఎడమ



చేతి వాటం బ్యాటర్లకు స్టార్క్ కొరకరాని కొయ్యే. స్వింగ్‌కు అనుకూలించే పిచ్‌లపై బంతి ఎటుపడి ఎటు వెళ్తుందో తెలుసుకునే లోపే ఔటైన సందర్భాలు ఎన్నో. తన కెరీర్‌లో అతడు 125 మంది లెఫ్ట్‌హ్యాండ్ బ్యాటర్లను పెవిలియన్ చేర్చాడు.
వన్డే, టీ20ల్లో స్టార్క్ వేరు.. టెస్టుల్లో వేరు అన్నట్లుగానే అనిపిస్తుంది అతడి బౌలింగ్. ఆరంభంలోనే వికెట్లు తీయడంతో పాటు ఛేంజ్ బౌలర్‌గా వచ్చి మధ్యలోనూ వికెట్లు పడగొట్టి భాగస్వామ్యాలను విడదీస్తాడు. ఇలా అతను మలుపు తిప్పిన మ్యాచ్‌లు ఎన్నో! ఇక గులాబి బంతితో స్టార్క్ ఇంకా ప్రమాదకరంగా మారతాడు. ఈ మ్యాచ్‌ల్లో 18 సగటుతో 74 వికెట్లు పడగొట్టాడు. తాజాగా వెస్టిండీస్‌తో డే/నైట్ టెస్టు మ్యాచ్ స్టార్క్ ఉత్తమ ప్రదర్శనకు వేదికగా నిలిచింది. స్టార్క్ స్వింగ్‌కు విండీస్ బ్యాటర్ల నుంచి సమాధానమే లేదు. బ్యాక్ ఆఫ్ లెంగ్త్, షార్ట్ పిచ్ బంతులతో అతడు ప్రత్యర్థి పనిపట్టాడు. విండీస్‌పై స్టార్క్ తీసిన 6 వికెట్లలో తొలి 5 వికెట్లను కేవలం 15 బంతుల వ్యవధిలో పడగొట్టాడు. షేన్‌వార్న్, మెక్‌గ్రాత్, నాథన్ లైయన్ తర్వాత టెస్టుల్లో 400 వికెట్లు తీసిన ఆస్ట్రేలియా బౌలర్ స్టార్కే. బంతుల పరంగా 400 వికెట్ల మైలురాయిని వేగంగా అందుకున్న రెండో పేసర్ స్టార్క్ (19064). డేల్ స్టెయిన్ (16334) ఈ జాబితాలో ముందున్నాడు. 35 ఏళ్ల స్టార్క్ ఈ జోరునే మున్ముందు కూడా కొనసాగిస్తే మరిన్ని రికార్డులు కొల్లగట్టడం ఖాయం.



## అదరగొట్టిన అమ్మాయిలు.. తొలి వన్డేలో ఇంగ్లాండ్‌పై భారత్ విజయం

సౌథాంప్టన్: ఇంగ్లాండ్‌పై తొలి టీ20 సిరీస్ (32 తేడాతో) నెగ్గిన భారత మహిళల జట్టు.. సౌథాంప్టన్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి వన్డేలోనూ అదరగొట్టింది. ఆ జట్టుపై 4 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 258 పరుగులు చేసింది. సోఫియా డంక్లీ (83: 92 బంతుల్లో 9 ఫోర్లు), డేవిడ్‌సన్ రిచర్డ్స్ (53) అర్ధశతకాలతో రాణించారు. భారత బౌలర్లలో స్నేహ్ రాణా 2, క్రాంతి గౌడ్ 2, అమన్‌జోత్ కౌర్, శ్రీ చరణి ఒక్కో వికెట్ తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టు 48.2 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.

భారత జట్టులో దీప్తి శర్మ (62*: 64 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్స్) చెలరేగింది. జెమీమా రోడ్రిగ్స్ (48: 54 బంతుల్లో 5 ఫోర్లు) తృటిలో అర్ధశతకం మిస్ చేసుకుంది. ప్రతీకా రావల్ (36), స్మృతి మంధాన (28), హర్లీన్ డియోల్ (27), హర్మన్‌ప్రీత్ కౌర్ (17), రీచా ఘోష్ (10), అమన్‌జోత్ కౌర్ (20*: 14 బంతుల్లో 3 ఫోర్లు) పరుగులు చేశారు. ఇంగ్లాండ్ బౌలర్లలో ఛార్లెట్ డీన్ 2, లారెన్ బెల్, సోఫీ ఎకెల్‌స్టోన్, లారెన్ ఫైలర్ ఒక్కో వికెట్ తీశారు. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 10తో ఆధిక్యం సాధించింది.

## నేను కెప్టెన్‌గా ఉన్నపుడు.. నా మాట వినేవాడే కాదు: జో రూట్

టీమిండియాతో రెండో టెస్టులో ఘోర పరాజయం పాలైన ఇంగ్లండ్.. లార్డ్స్ లో ఇందుకు బదులు తీర్చుకుంది. ఆఖరి వరకు ఉత్కంఠగా సాగిన పోరులో ఎట్టకేలకు గిల్ సేనపై 22 పరుగుల తేడాతో గెలుపొందింది. తద్వారా టెండుల్కర్ ఆండర్సన్ ట్రోఫీలో 21తో ముందంజ వేసింది. ఇక మూడో టెస్టులో ఇంగ్లండ్ విజయంలో కెప్టెన్ బెన్ స్టోక్స్ (Ben Stokes)ది కీలక పాత్ర.

### తగ్గేదేలే

ఓవైపు ఫిట్‌నెస్ సమస్యలు వేధిస్తున్నా స్టోక్స్ ఎక్కడా తగ్గేదేలే అన్నట్లు ఇటు బ్యాట్‌తోనూ.. అటు బంతితోనూ సత్తా చాటాడు. ఈ సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్ కీలక భాగస్వామ్యాలు నెలకొల్పడంతో పాటు.. టీమిండియా కీలక వికెట్లు కూల్చి జట్టు విజయానికి పునాది వేశాడు.
లార్డ్స్ టెస్టులో స్టోక్స్ రెండు ఇన్నింగ్స్‌లో వరుసగా 44, 33 పరుగులు చేశాడు. అదే విధంగా.. టీమిండియా రెండు ఇన్నింగ్స్‌లో కలిపి 44 ఓవర్ల పాటు బౌలింగ్ చేసి మొత్తంగా ఐదు వికెట్లు పడగొట్టాడు. తొలి ఇన్నింగ్స్‌లో కరుణ్ నాయర్ (40), నితీశ్ రెడ్డి (30) వికెట్లు కూల్చిన స్టోక్స్.. రిషభ్ పంత్ (74)ను రనౌట్ చేశాడు. అదే విధంగా.. రెండో ఇన్నింగ్స్‌లో కేఎల్ రాహుల్ (39), ఆకాశ్ దీప్ (1) వికెట్లను పడగొట్టిన స్టోక్స్.. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. ఈ నేపథ్యంలో స్టోక్స్ పట్టుదల, జట్టు ప్రయోజనాల పట్ల అతడి నిబద్ధత గురించి సహచర ఆటగాడు, మాజీ కెప్టెన్ జో రూట్ (Joe Root) ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.



**నేను కెప్టెన్‌గా ఉన్నపుడు..
నా మాట వినేవాడే కాదు**

టీమిండియాతో నాలుగో టెస్టుకు ముందు రూట్ మాట్లాడుతూ.. ''అతడు ప్రతిసారీ నా మాట వినడు. ముఖ్యంగా నేను కెప్టెన్‌గా ఉన్నప్పుడు ఎంతగా చెప్పినా వినేవాడే కాదు. తన శరీరాన్ని కష్టపెట్టి ఎక్కువగా బౌలింగ్ చేసేవాడు.
పనిభారాన్ని తగ్గించుకోమని చెబితే.. తను మాత్రం అసాధారణ రీతిలో జట్టు కోసం పట్టుదలగా ఆడేవాడు. కొన్నిసార్లు అతడి గాయాలు మరీ తీవ్రతరమైతే పరిస్థితి ఏమిటని నేను భయపడిపోయేవాడిని. కానీ అతడు మాత్రం రెండుసార్లు తీవ్రంగా గాయపడిన తర్వాత కూడా మళ్లీ కోలుకుని ఇలా అద్భుతంగా రాణిస్తున్నాడు. ఆట పట్ల తన అంకిత భావం అలాంటిది మరి'' అని స్టోక్స్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. కాగా లార్డ్స్ టెస్టులో రూట్ స్టోక్స్ కలిసి రెండు ఇన్నింగ్స్‌లో వరుసగా 88, 67 పరుగుల భాగస్వామ్యాలు నమోదు చేశారు. ఇక తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ (104) చేసిన రూట్.. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం 40 పరుగులకే పెవిలియన్ చేరాడు. కాగా భారత్ ఇంగ్లండ్ మధ్య మాంచెస్టర్ (జూలై 23 27)లో నాలుగో టెస్టు నిర్వహణకు షెడ్యూల్ ఖరారైన విషయం తెలిసిందే.



## లార్డ్స్‌లో గెలిచినా ఇంగ్లాండ్‌కు సుఖం లేదుగా.. గట్టి షాక్ ఇచ్చిన ఐసీసీ..!

లార్డ్స్ మైదానంలో జరిగిన మూడో టెస్టులో ఇంగ్లాండ్ జట్టు భారత జట్టుపై విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ గెలుపుతో ఐదు టెస్టుల సిరీస్‌లో 21 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అయితే విజయ ఆనందం ఆస్వాదించక ముందే.. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) నుంచి ఇంగ్లాండ్‌కు షాకింగ్ న్యూస్ ఎదురైంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (WTC) పాయింట్ల కోతతో పాటు.. ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులోనూ తగ్గింపు జరగడం ఆ జట్టుకు పెద్ద షాక్‌గా మారింది.
లార్డ్స్ టెస్టులో ఇంగ్లాండ్ జట్టు నిర్ణీత సమయానికి రెండు ఓవర్లు తక్కువగా వేసింది. ఐసీసీ నిబంధనల ప్రకారం.. ఒక్క ఓవర్ ఆలస్యం అంటే ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో 5 శాతం కోత విధించాల్సి ఉంటుంది. ఆ క్రమంలో రెండు ఓవర్లు తక్కువగా వేసినందుకు మ్యాచ్ ఫీజులో మొత్తం 10 శాతం ఫైన్ విధించబడింది. స్లో ఓవర్ రేటుకు సంబంధించి జరిమానాతో పాటు, ఇంగ్లాండ్ జట్టుకు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌లో రెండు పాయింట్ల కోత విధించబడింది. ఈ నిర్ణయంతో ఇంగ్లాండ్ పాయింట్లు 24 నుంచి 22కు తగ్గిపోయాయి. దీనితో WTC స్టాండింగ్స్‌లో ఇంగ్లాండ్ స్థానానికి ఇది భారీ దెబ్బగా మారింది.

ఈ తప్పిదాన్ని ఇంగ్లాండ్ జట్టు కెప్టెన్ బెన్ స్టోక్స్ అంగీకరించడంతో, ఐసీసీ ఎటువంటి విచారణ అవసరం లేదని స్పష్టం చేసింది. జట్టు బాధ్యత వహించిన నేపథ్యంలో జరిమానా విధించి ప్రక్రియ ముగిసిందని ఐసీసీ తెలిపింది. ఈ పెనాల్టీతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో ఇంగ్లాండ్ మూడో స్థానానికి పడిపోయింది. ఈ మధ్యే బంగ్లాదేశ్‌పై గెలిచిన శ్రీలంక, ఇప్పుడు రెండో స్థానానికి ఎగబాకింది. పాయింట్ల పరంగా జరిగిన ఈ మార్పులు సిరీస్‌లో కీలకంగా నిలవనున్నాయి. ఇక భారత్, ఇంగ్లాండ్ మధ్య నాలుగో టెస్టు మ్యాచ్ జూలై 23 నుంచి 27 వరకు మాంచెస్టర్‌లో జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను సొంతం చేసుకోవాలని ఇంగ్లాండ్ భావిస్తోంది. అయితే భారత్ మాత్రం ఈ టెస్టును గెలిచి సిరీస్‌ను సమం చేయాలన్న పట్టుదలతో సిద్ధమవుతోంది.




## ఫలితానికే కాదు... గుణపాఠాల కోసం గుర్తుండిపోతాయి కొన్ని మ్యాచ్‌లు..

### * సిరాజ్ ఎమోషనల్ పోస్ట్..!

ఇంగ్లాండ్‌తో లార్డ్స్‌లో జరిగిన మూడవ టెస్ట్ మ్యాచ్ భారత్‌కి చేదు ఫలితాన్ని ఇచ్చింది. ఇకపోతే, ఈ మ్యాచ్ లో చివరి వికెట్ గా బౌల్డ్ అయిన భారత ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ మాత్రం భావోద్వేగంతో అభిమానుల హృదయాలను గెలుచుకున్నాడు. కేవలం 22 పరుగుల తేడాతో టీమిండియా ఓడిపోయిన ఈ మ్యాచ్ అనంతరం, సిరాజ్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఒక సందేశాన్ని పోస్ట్ చేశాడు. అదేంటంటే..

"కొన్ని మ్యాచ్‌లు ఫలితం కోసం కాకుండా, అవి మనకు నేర్పిన పాఠాల కారణంగా మనతోనే ఉంటాయి" అంటూ సిరాజ్ రాసిన ఈ పోస్ట్‌లో తన ఎమోషన్‌ను పంచుకున్నాడు. లార్డ్స్ టెస్ట్ మొత్తం హోరాహోరీగా సాగింది. రెండు జట్లు గెలుపుకోసం తీవ్రంగా పోటీపడ్డాయి. చివరి రోజు లంచ్ సమయానికే ఎనిమిది వికెట్లు కోల్పోయిన భారత్, మూడో సెషన్‌లో కొంత పోరాడినప్పటికీ, చివరకు మహ్మద్ సిరాజ్ వికెట్ కోల్పోవడంతో మ్యాచ్ ముగిసింది.
ఈ సమయంలో ఇంగ్లాండ్ బౌలర్లు తమ ఉత్తమ ప్రదర్శనను కనబరిచారు. భారత్ చివరి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ విఫలమవడంతో మ్యాచ్ వాళ్లవైపు మళ్లిపోయింది. అయితే మ్యాచ్ ముగిసిన తర్వాత జో రూట్, జాక్ క్రాలీ సిరాజ్ దగ్గరికి వచ్చి ఓదార్చిన దృశ్యం సోషల్ మీడియాలో వైరల్ అయింది. టెస్టు సిరీస్‌లో ఈ విజయంతో ఇంగ్లాండ్ జట్టు 21 ఆధిక్యంలోకి వెళ్లింది. అయినప్పటికీ, భారత జట్టు ప్రదర్శనపై విమర్శలతో పాటు సపోర్టింగ్ వ్యాఖ్యలు కూడా వస్తున్నాయి. ముఖ్యంగా మహ్మద్ సిరాజ్ వేసిన స్పెల్‌లు, అతని ఎనర్జీ మ్యాచ్‌కి కొత్త ఉత్సాహం తీసుకువచ్చాయి. ఇక నాలగవ టెస్ట్ జులై 23 నుండి మొదలు కానుంది.



## తప్పేం లేదు.. కోహ్లీ టెస్టుల నుంచి రిటైర్మెంట్ వెనక్కి తీసుకోవాలి: భారత మాజీ క్రికెటర్

విరాట్ కోహ్లీ తన రిటైర్మెంట్‌పై వెనక్కి తగ్గి తిరిగి టెస్ట్ క్రికెట్ ఆడాలని భారత మాజీ ఆల్‌రౌండర్, 1983 ప్రపంచ కప్ హీరో మదన్ లాల్ విజ్ఞప్తి చేశారు. ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌కు ముందు కోహ్లీ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అతను తీసుకున్న నిర్ణయం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఇంగ్లాండ్‌తో సిరీస్‌లో భారత్ ప్రస్తుతం 13తో వెనుకబడి ఉంది. సీనియర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేకపోవడం భారత్‌కు సవాలుగా మారిందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.
మదన్‌లాల్ తాజాగా ఓ షోలో పాల్గొనగా కోహ్లీ రిటైర్మెంట్ విషయం ప్రస్తావనకు వచ్చింది. 'భారత క్రికెట్ పట్ల విరాట్ కోహ్లీకి ఉన్న మక్కువ అసమానమైనది. అతను మళ్లీ టెస్టు క్రికెట్ ఆడాలనేది నా కోరిక. రిటైర్మెంట్‌పై వెనక్కి తగ్గడంలో తప్పు లేదు. ఈ సిరీస్‌లో కాకపోయినా తదుపరి సిరీస్‌లో కోహ్లీ తిరిగి రావాలి. కోహ్లీ పునరాగమనం టీమ్ఇండియాకు పెద్ద బూస్ట్‌ను ఇస్తుంది. అతని ఎనర్జీ, అనుభవం, ప్రభావం అమూల్యమైనవి. ఈ లక్షణాలు యువ ఆటగాళ్లకు స్ఫూర్తినిస్తాయి. ఒత్తిడిలో జట్టు స్థిరంగా ఉండటానికి సహాయపడతాయి' అని మదన్‌లాల్ అభిప్రాయపడ్డారు.



# థియేటర్లో దేఖలేదు.. ఇప్పుడేమో తెగ

* అనంతిక నటించిన 'ఎనిమిది వసంతాలు' థియేటర్లలో డిజాస్టర్
* అయినా నెట్‌ఫ్లిక్స్‌లో సూపర్ హిట్!
* నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతున్న సినిమాకు ప్రశంసలు!

అనంతిక ప్రధాన పాత్రలో ఫణీంద్ర నరసెట్టి డైరెక్షన్‌లో రూపొందిన ఎనిమిది వసంతాలు సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ సినిమా కొన్నాళ్ల క్రితం థియేటర్లలో రిలీజ్ అయింది. అయితే సినిమా రిలీజ్‌కి ముందు దర్శకుడు చేసిన నోటి దురద కామెంట్స్ కారణంగా పెద్దగా ప్రేక్షకులు ఈ సినిమాని పట్టించుకోలేదు.

థియేటర్లలో ఈ సినిమా ఊహించని డిజాస్టర్‌గా నిలిచింది. నిజానికి ఈ సినిమా ఫస్ట్ హాఫ్ బాగానే అనిపించినా, సెకండ్ హాఫ్ విషయంలో చాలామందికి ఎన్నో కంప్లైంట్స్ ఉన్నాయి. మొత్తం మీద ఈ సినిమా ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. అయితే థియేటర్లో చూడని ప్రేక్షకులందరూ ఈ సినిమాని నెట్‌ఫ్లిక్స్‌లో చూసి సినిమా అద్భుతం అంటూ కామెంట్ చేస్తున్నారు.
దీంతో కొంతమంది థియేటర్లలో ఉన్నప్పుడేమో దేఖలేదు, ఇప్పుడేమో అద్భుతం అమోఘం అంటూ కామెంట్స్ చేస్తున్నారు, వీళ్లందరూ థియేటర్‌కి వెళ్లి సినిమా చూసి ఉంటే సినిమా హిట్ అయ్యేదేమో కదా అనే కామెంట్స్ చేస్తున్నారు. మొత్తం మీద ఈ సినిమా థియేటర్లలో పెద్దగా వర్కౌట్ కాకపోయినా, ఓటీటీ వాళ్లకు మాత్రం గట్టిగానే వర్కౌట్ అయ్యేలా కనిపిస్తోంది. సినిమా రిలీజ్ అయి దాదాపు మూడు నాలుగు రోజులు అవుతుంది. ఇప్పటికీ ఈ సినిమా గురించి ప్రేక్షకులు మాట్లాడుకుంటూనే ఉన్నారు.

# హోంబలేలో మూడు భారీ చిత్రాలు.. ప్రభాస్ ఏమన్నారంటే

ప్రభాస్ హీరోగా హోంబలే ఫిల్మ్స్ మూడు భారీ ప్రాజెక్ట్‌లు చేయనున్నట్లు గతేడాది ప్రకటించిన విషయం తెలిసిందే. ఒకే బ్యానర్‌లో మూడు ప్రాజెక్ట్‌లు చేయడంపై ప్రభాస్ స్పందించారు. ఓ ఆంగ్ల వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో హోంబలే ఫిల్మ్స్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ బ్యానర్‌లో వర్క్ చేయడం ఎంతో ప్రత్యేకమన్నారు.

''విజయ్ కిరంగదూర్ వల్లే హోంబలే సంస్థ ఈ స్థాయికి చేరింది. తనతో కలిసి వర్క్ చేసే వారిని ఆయన జాగ్రత్తగా చూసుకుంటారు. అందరితో కలివిడిగా ఉంటారు. 'సలార్'తో మా ప్రయాణం మొదలైంది. మేమంతా ఒక కుటుంబంలా మారాం. ఆయన నాకొక కుటుంబ సభ్యుడితో సమానం. నా మాదిరిగానే బయట వారితో ఎక్కువగా కలవరు. 'కేజీయఫ్' షూట్‌లో చోటు చేసుకున్న ఒక సంఘటన నాకు ఇప్పటికీ గుర్తుంది. ఆ సినిమా కోసం ఒక భారీ సెట్ వేయగా అనుకోకుండా అగ్నిప్రమాదం జరిగింది. బడ్జెట్ విషయంలో టీమ్ అందరూ ఎంతో కంగారుపడ్డారు. 'కంగారు పడొద్దు. డబ్బు విషయంలో ఏమాత్రం ఆలోచించవద్దు. అనుకున్న విధంగా సినిమా చేయండి' అని విజయ్ ధైర్యం చెప్పారు. సినిమా మేకింగ్‌కు వచ్చేసరికి క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడరు. ఆ విషయం నాకెంతో నచ్చింది. అందుకే ఆయనతో వరుస ప్రాజెక్ట్‌లు చేస్తున్నా'' అని ప్రభాస్ తెలిపారు.

విభిన్నమైన కథలతో ప్రేక్షకులకు వినోదాన్ని అందించాలనే లక్ష్యంతో విజయ్ కిరంగదూర్ 'హోంబలే ఫిల్మ్స్' నిర్మాణ సంస్థను స్థాపించారు. పునీత్ రాజ్‌కుమార్ హీరోగా నటించిన 'నిన్నిందలే'తో నిర్మాణ రంగంలో ఈ సంస్థ ప్రయాణం మొదలైంది. 2018లో విడుదలైన 'కేజీయఫ్' ఈ సంస్థకు గుర్తింపు తెచ్చిపెట్టింది. దీని తర్వాత 'కాంతార', 'సలార్ సీజ్ ఫైర్' వంటి చిత్రాలు ఈ బ్యానర్‌లో నిర్మితమై ఘన విజయాన్ని అందుకున్నాయి. 2023లో వచ్చిన 'సలార్' కోసం ప్రభాస్ వర్క్ చేశారు. దీనికి కొనసాగింపుగా 'సలార్ 2' రానుంది.
ప్రభాస్‌తో చేయనున్న మూడు ప్రాజెక్ట్‌లను ఉద్దేశించి గతేడాది చివర్లో ఈ సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. ''భారతీయ సినిమా ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసేలా మూడు చిత్రాల భాగస్వామ్యంలో ప్రభాస్‌తో కలిసి వర్క్ చేయడం ఆనందంగా ఉంది. ఎప్పటికీ గుర్తుండిపోయే సినిమాటిక్ అనుభూతిని సృష్టించాలనే మా నిబద్ధతకు సంబంధించిన ప్రకటన ఇది. వేదిక సిద్ధమైంది. ముందుకుసాగే మార్గం అపరిమితంగా ఉంటుంది. #Salaar2తో ఈ ప్రయాణం ప్రారంభమవుతుంది'' అని తెలిపింది. 2026, 2027, 2028ల్లో ఈ చిత్రాల నిర్మాణం ఉండనున్నట్లు చెప్పింది. 'సలార్ 2' మినహాయించి మిగిలిన ప్రాజెక్టులు ఏమిటనే విషయాన్ని నిర్మాణ సంస్థ తెలియజేయలేదు.





# 'స్పిరిట్' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా: త్రిప్తి డిమ్రి

ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు నటి త్రిప్తి డిమ్రి . ఆమె నటించిన 'ధడక్ 2' ఆగస్టు 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన అప్‌కమింగ్ చిత్రాల గురించి పంచుకున్నారు. సందీప్ వంగా దర్శకత్వంలో తాను నటించిన 'స్పిరిట్' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.
"విభిన్నమైన కథల్లో నటించినప్పుడే నటిగా ఎదుగుదల ఉంటుంది. ఇండస్ట్రీలోని టాలెంటెడ్ డైరెక్టర్ల సినిమాల్లో నటించే అవకాశం రావడం గొప్ప బహుమతి. వేర్వేరు వ్యక్తులతో పనిచేయడం మంచి అనుభవం. వారి నుంచి ఎన్నో కొత్త విషయాలు నేర్చుకోవచ్చు. అవి కెరీర్‌కు ఎంతో ఉపయోగపడతాయి. నేను విశాల్ భరద్వాజ్ దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నాను. ఈ ఏడాదిలోనే అది విడుదల కానుంది. దానితో పాటు 'స్పిరిట్'లో నటిస్తున్నా. దీన్ని సందీప్ వంగా గొప్పగా తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం విడుదల కోసం ఉత్సాహంగా ఉన్నాను. 'స్పిరిట్' ఓ అందమైన చిత్రం" అని త్రిప్తి తెలిపారు.

**జాన్వీ, దీపికా బదులుగా త్రిప్తి!**

జాన్వీ కపూర్ తొలి సినిమా 'ధడక్'. విజయవంతమైన ఈ రొమాంటిక్ ఫిల్మ్‌కు సీక్వెల్‌గా 'ధడక్ 2' రూపొందింది. అయితే ఈ సీక్వెల్‌లోనూ జాన్వీ నటిస్తారని అనుకున్నారు. అయితే ఆమెకు బదులుగా త్రిప్తిని తీసుకున్నారు దర్శకుడు. షాజియా ఇక్బాల్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ధడక్'లో సిద్ధాంత్ చతుర్వేది సరసన త్రిప్తి కనిపించనున్నారు. ఇక ప్రభాస్ హీరోగా రానున్న 'స్పిరిట్' సినిమా కోసం సందీప్ వంగా మొదట దీపికా పదుకొణెను సంప్రదించినట్లు వార్తలు వచ్చాయి. తర్వాత కొన్ని రోజులకు ఈ ప్రాజెక్ట్‌లో త్రిప్తిని తీసుకుంటున్నట్లు టీమ్ ప్రకటించడం గమనార్హం.



# హీరో రవితేజకు పితృవియోగం..

ప్రముఖ నటుడు రవితేజకు పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి రాజగోపాల్ రాజు (90) కన్నుమూశారు. హైదరాబాద్‌లోని రవితేజ నివాసంలో మంగళవారం రాత్రి రాజగోపాల్ రాజు తుదిశ్వాస విడిచారు. ఆయనకు ముగ్గురు కుమారులు కాగా.. వారిలో రవితేజ పెద్ద కుమారుడు. రెండో కుమారుడు భరత్ 2017లో కారు ప్రమాదంలో కన్నుమూశారు. మరో కుమారుడు రఘు నటుడిగా పలు సినిమాల్లో కనిపించారు.

తూర్పుగోదావరి జిల్లాలో జన్మించిన రాజగోపాల్ రాజు ఫార్మాసిస్ట్‌గా వర్క్ చేశారు. ఉద్యోగరీత్యా ఉత్తర భారతదేశంలో ఎక్కువగా గడిపారు. చిత్ర పరిశ్రమకు రాకముందు రవితేజ కూడా జైపూర్, దిల్లీ, ముంబయిల్లో ఉన్నారు. రాజగోపాల్ రాజు మృతిపై సినీ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటున్నారు.


''సోదరుడు రవితేజ తండ్రి రాజగోపాల్ రాజు మరణవార్త విని చాలా బాధపడ్డాను. ఆయన్ని చివరిసారి 'వాల్తేరు వీరయ్య' సెట్లో కలిశాను. ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి నా హృదయపూర్వక సానుభూతి తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను'' చిరంజీవి

''ప్రముఖ కథానాయకుడు రవితేజ తండ్రి రాజగోపాల రాజు కన్నుమూశారని తెలిసి చింతించాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. రవితేజకు, ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను'' పవన్ కల్యాణ్

# తల్లిదండ్రులైన కియారా-సిద్ధార్థ్ మల్హోత్ర దంపతులు

నటి కియారా అద్వాణీ నటుడు సిద్ధార్థ్ మల్హోత్ర దంపతులు తల్లిదండ్రులు అయ్యారు. వారికి పండంటి ఆడబిడ్డ జన్మించింది. ముంబయిలోని రిలయన్స్ ఆసుపత్రిలో కియారా ప్రసవించినట్లు బాలీవుడ్ మీడియా వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు ఈ ఏడాది ఫిబ్రవరి 28న ఈ జంట ప్రకటించిన విషయం తెలిసిందే.

2021లో విడుదలైన 'షేర్షా'లో సిద్ధార్థ్, కియారా నటించారు. ఆ సినిమా షూటింగ్‌లోనే వీరిద్దరి మధ్య ప్రేమ పుట్టింది. 'కాఫీ విత్ కరణ్' సీజన్ 8లో భాగంగా తన లవ్ స్టోరీని కియారా పంచుకుంది. ఇటలీలోని రోమ్‌లో సిద్ధార్థ్ తనకు లవ్ ప్రపోజ్ చేసినట్లు చెప్పింది. దీంతో 2023 ఫిబ్రవరి 7న కుటుంబసభ్యుల సమక్షంలో రాజస్థాన్‌లో వీరి పెళ్లి జరిగింది. వివాహం తర్వాత కూడా వీరిద్దరూ సినిమాల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం కియారా నటించిన 'వార్ 2' ఈ ఆగష్టు 14న విడుదల కానుంది. ఇక సిద్ధార్థ్ మల్హోత్రా, జాన్వీ కపూర్ జంటగా రూపుదిద్దుకుంటున్న 'పరమ్ సుందరి' ఈనెల 25న విడుదల కానుంది. అరునాభ్ కుమార్ దర్శకత్వంలో 'వివాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్'లోనూ సిద్ధార్థ్ ప్రధాన పాత్రలో నటిస్తున్నాడు.



Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10. Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: GATTIMI SATISH KUMAR, RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465